

మదనపల్లె పట్టణ వ్యూ

మదనపల్లెలో కొత్త మాస్టర్‌ప్లాన్

- ఆమోదం తెలిపిన ప్రభుత్వం
- 37.26 చదరపు కి.మీ. పెరిగిన పట్టణ విస్తీర్ణం
- కొత్త ప్లాన్ ఆధారంగానే నిర్మాణాలకు అనుమతి
- వివరాలు వెల్లడించిన కమిషనర్ ప్రమీల



మదనపల్లె, మే 8 (ఆంధ్రజ్యోతి): మదనపల్లె కొత్త మాస్టర్‌ప్లాన్‌కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు ప్రభుత్వం జీవో నెంబర్-48 జారీ చేసింది. రెండేళ్ల క్రితం పీఎంకే ఉడా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ తయారు చేసి డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (డీటీసీపీ)కి పంపగా, అమృత్‌స్కీం కింద ప్రభుత్వం ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక నుంచి పట్టణంతో పాటు కొత్తగా పట్టణ పరిధిలోకి చేరిన ఏరియాలలో కొత్తగా చేపట్టే నిర్మాణాలకు కొత్త మాస్టర్‌ప్లాన్ ఆధారంగానే అనుమతులు జారీ చేయనున్నారు. ప్రతి 20 ఏళ్లకోసారి పట్టణాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని, ఇప్పటికే ఉన్న వాటిని రివైజ్ చేసి మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తారు. ఇందులో భాగంగా పలమనేరు, పుంగనూరు, కుప్పం, మదనపల్లె మున్సిపాలిటీతో ఏర్పడిన (పీఎంకే ఉడా) అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటైంది. పీకేఎం ఉడా ఆధ్వర్యంలో ప్రైవేటు ఏజెన్సీ క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టి రానున్న 20 ఏళ్లలో పెరిగే జనాభా, పట్టణ విస్తరణ, భవనాల నిర్మాణం, ట్రాఫిక్‌కు అనుగుణంగా రోడ్ల విస్తరణ అంచనా వేస్తూ దీనిని రూపొందించింది. దీనిపై ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలు, వినతుల ఆధారంగా ఏడాదిన్నర క్రితం డీటీసీపీకి పంపించారు. అక్కడ పరిశీలన అనంతరం ప్రభుత్వం ఆమోదించింది. 2001 నాటి పాతమాస్టర్ ప్లాన్ జీవో నెంబర్-447 ప్రకారం పట్టణ విస్తీర్ణం 14.20 చ.కి.మి కాగా, ప్రస్తుతం 2041 నాటికి 37.26 కి.మి విస్తరిస్తుందని అంచనాతో ఈ ప్లాన్ రూపొందించారు. కొత్తమాస్టర్ ప్రకారమే ఇక నుంచి నిర్మాణాలకు అనుమతులు జారీ చేస్తామని మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల వివరించారు.

మదనపల్లె పట్టణానికి ఉత్తరం వైపున అంగళ్లు రెవెన్యూ గ్రామ పరిధిలోని గౌనివారిపల్లె పార్టు, పోతబోలు రెవెన్యూ గ్రామ పరిధిలోని పోతబోలు గ్రామం పార్టు, తూర్పు వైపున బసినికొండ రెవెన్యూ గ్రామంలోని వెంకప్పకోట పార్టు, దక్షిణం వైపున పుంగనూరు రోడ్డులోని కనుమలో గంగమ్మగుడి, రామసముద్రం రోడ్డులోని అంకిశెట్టిపల్లె వరకు, పడమర బెంగళూరురోడ్డు వైపున చిప్పిలి హంద్రీ-నీవా కాలువ వరకు, కోళ్లబైలు రెవెన్యూ గ్రామంలోని జగన్ కాలనీ వరకు, పొన్నేటిపాళెం రెవెన్యూ గ్రామంలోని సరస్వతీనగర్ వరకు హద్దులు నిర్ణయించారు. ఇందులో 2001 నాటి ప్లాన్ ప్రకారం మదనపల్లె మున్సిపాలిటీలో మదనపల్లె రూరల్, బి.కె.పల్లె, కమ్మపల్లె, పొన్నేటిపాళెం రెవెన్యూ గ్రామాలు ఉండగా, తాజాగా 2021 ప్లాన్ ప్రకారం వీటితో పాటు అదనంగా మదనపల్లె మండలంలోని బసినికొండ, వెంకప్పకోట, అంకిశెట్టిపల్లె, చిప్పిలి, పప్పిరెడ్డిగారిపల్లె, కోళ్లబైలు, పొన్నేటిపాళెం, కురబలకోట మండలంలోని అంగళ్లు రెవెన్యూ గ్రామాల పరిధిలోని మరికొన్ని గ్రామాలు చేరాయి.

ప్రధానమైన మార్పులు, చేర్పులు

మదనపల్లె పట్టణంలో ఇదివరకే జారీ చేసిన పాత మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆయా వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రెసిడెన్షియల్ కేటగిరీని కమర్షియల్ విభాగంలో, కమర్షియల్ విభాగాన్ని రెసిడెన్షియల్ ఏరియాగా, మరికొన్నింటిని ఇండస్ట్రియల్ ఏరియాగా ప్లాన్‌లో చూపించారు. అలాగే ఒకే ఏరియాను మూడు విభాగాలుగా చూపించారు. దీంతో కొత్తగా నిర్మాణం చేపట్టే వాటికి ప్లాన్ మంజూరు కాకపోవడంతో బ్యాంకు రుణాలు అందక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో చెరువులు, కుంటలు, వాగులు, వంకలను కూడా రెసిడెన్షియల్ ఏరియాగా చూపించగా, మరికొన్ని ప్రైవేటు స్థలాలు, ప్లాట్లను కూడా రోడ్లు, కాలువలు, బఫర్ జోన్లుగా విభజించి చూపించడంతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కొత్తమాస్టర్ ప్లాన్‌ను రూపొందించినట్లు టౌన్ ప్లానింగ్ అధికారులు చెబుతున్నారు.

- మదనపల్లె నీరుగట్టువారిపల్లెలోని చేనేత మగ్గాలు, కార్మికులను దృష్టిలో పెట్టుకుని రెసిడెన్షియల్, కమర్షియల్, ఇండస్ట్రియల్ ఏరియాగా విభజించారు.
- పట్టణ నడిబొడ్డున ఉన్న బి.కె.పల్లె సర్వే నెంబర్-280 కోమటివానిచెరువును ఇదివరకే పాత ప్లాన్‌లో స్టేడియంగా చూపించగా, దానిని ప్రస్తుతం గురివిశెట్టి చెరువుగా మార్చారు.
- పట్టణ శివారులోని పొన్నేటిపాళెం రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్-425లోని మామిడిమానుకుంటను కుంటగా నమోదు చేయడంతో ఇదివరకే కొత్తగా చేపట్టే నిర్మాణాలకు ప్లాన్ అనుమతులు ఆపేశారు. తాజాగా దానికి రెసిడెన్షియల్ జోన్ కింద ప్లాన్ అనుమతులు ఇచ్చేలా ప్లాన్‌లో చూపించారు.
- స్థానిక తిరుపతి రోడ్డులోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఇండిస్ట్రియల్‌గా నమోదు చేయగా, తాజాగా అందులో కొన్ని ఏరియాలను కమర్షియల్‌గా మార్పు చేశారు.

మరోవైపు పట్టణ శివారు ప్రాంతాల గుండా రూపొందించిన ఈ మాస్టర్ ప్లాన్‌లో బౌండరీలు(సరిహద్దులు) పెంచడంతోపాటు 30 అడుగుల కంటే ఎక్కువ వెడల్పు ఉన్న 65 రోడ్లను కొత్తగా ఇందులో చేర్చారు. ఇది వరకే ఉన్న పాతమాస్టర్ ప్లాన్‌లో ఉండి అమలు కాని 18 రోడ్లను తొలగించగా, 69 రోడ్లను కనెక్టివిటీ కోసం వాటిని వెడల్పుగా చూపించారు.



కొత్త మాస్టర్‌ప్లాన్‌ను ప్రదర్శిస్తున్న కమిషనర్ ప్రమీల, టౌన్‌ప్లానింగ్ అధికారిణి జకీరాబేగం

పీలేరును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

పరిశ్రమలతో నిరుద్యోగులకు ఉపాధి : ఎమ్మెల్యే కిశోర్



ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ చామకూరి శ్రీధర్

వాల్మీకిపురం, మే 8 (ఆంధ్రజ్యోతి): పీలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలా ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం వాల్మీకిపురం మండలంలోని తాటిగుంటపల్లె గ్రామ సమీపంలోని ఏపీఐఐసీ భూములలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు ఎమ్మెల్యే, కలెక్టర్ చామకూరి శ్రీధర్‌లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి అనేది అనుకున్న వెంటనే సాధ్యమయ్యేది కాదని పీలేరు నియోజకవర్గంలో 20 ఏళ్ల క్రితమే ముందుచూపు దిశగా అభివృద్ధికి పునాది వేయడం జరిగిందన్నారు. తన అన్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వ చీఫ్ విప్‌గా ఉన్న సమయాన నియోజకవర్గంలో పారిశ్రామికవాడల నిమిత్తం భూములు కొనుగోలు చేసి భవిష్యత్తు అభివృద్ధికి అడుగులు వేశారన్నారు. అలాగే కలికిరిలో సైనిక్ స్కూల్, సీఆర్‌పీఎఫ్ బెటాలియన్, జేఎన్‌టీయూ కళాశాల ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. వాల్మీకిపురం మండలంలోని తాటిగుంటపల్లె ప్రాంతాలో పారిశ్రామిక వాడల ఏర్పాటుకు రైతుల నుంచి సేకరించిన భూములు ప్రస్తుతం పరిశ్రమల ఏర్పాటుతో వెయ్యికోట్ల పైగా ధరలు ఉండటం గర్వించదగ్గ విషయమన్నారు. ఎంఎస్ఎంఈ పారిశ్రామిక వాడ పార్కులో వచ్చే చిన్న, మధ్య తరగతి పరిశ్రమలతో ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు.

తాటిగుంటపల్లె పారిశ్రామికవాడలో వచ్చే కంపెనీల ద్వారా భూములు ఇచ్చిన రైతుల కుటుంబాలలో విద్యార్హతను బట్టి ఉద్యోగావకాశాలు కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో గొప్ప ఆశయంతో ఎంఎస్ఎంఈ పారిశ్రామిక వాడల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని తద్వారా నిరుద్యోగులకు ఉపాధి, ఆ ప్రాంతాల అభివృద్ధి కూడా మున్ముందు పరుగులు పెట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి, ఏపీఐఐసీ జోనల్ ఆఫీసర్ శ్రీనివాసమూర్తి, ఎంపీడీవో మనోహర్ రాజు, సర్పంచ్‌లు నగేష్, సురేష్‌కుమార్‌రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఏడు ఆలయాలకు కమిటీలు

- నియామకానికి నోటిఫికేషన్ విడుదల
- జిల్లా దేవదాయ శాఖాధికారి విశ్వనాథ్ వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా దేవదాయ శాఖాధికారి విశ్వనాథ్

మదనపల్లె అర్బన్, మే 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఏడు ఆలయాలకు ఆలయ కమిటీల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేశామని జిల్లా దేవదాయ శాఖాధికారి సి.విశ్వనాథ్ తెలిపారు. గురువారం స్థానిక మడికయ్యల శివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఏడు ఆలయాలకు దేవదాయ కమిషనర్ ఆదేశాల మేరకు ఈనెల 6న కమిటీల ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. మదనపల్లె మండలం బసినికొండ గ్రామంలోని కనుమలో గంగమ్మ ఆలయం, నిమ్మనపల్లె మండలం తవళం సమీపంలోని నేలమల్లేశ్వరస్వామి ఆలయం, పీలేరు మండలం దొడ్డిపల్లెలోని చెన్నకేశవస్వామి ఆలయం, పీలేరులోని రౌద్ర అంకాలమ్మ ఆలయం, కురబలకోట మండలం తెట్టు గ్రామంలోని సంతాన వేంకటేశ్వరస్వామి ఆలయం, రాజంపేట మండలం హత్యరాలలోని కామాక్షి త్రేతేశ్వర ఆలయం, రైల్వేకోడూరులోని భుజంగేశ్వరస్వామి ఆలయాల కమిటీల ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. ఆశావహులు ఈనెల 25వ తేదీలోగా రాయచోటిలోని జిల్లా దేవదాయశాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. జిల్లాలోని 275 ఆలయాలకు దూప, దీప నైవేద్యాల పథకం మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రతి ఆలయానికి పది వేల రూపాయల చొప్పున అందచేస్తారన్నారు. ఇందులో ఆలయ అర్చకుడికి నెలకు 7 వేల రూపాయలు, దూప, దీప నిర్వహణ ఖర్చులకు 3 వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. సక్రమంగా విధులు నిర్వహించని ఆలయాలకు దూప, దీప నైవేద్యాల పథకం నుంచి ఆయా ఆలయాలను తొలగించడానికి ఎండోమెంట్ కమిషనర్‌కు సిఫార్సు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మదనపల్లె గ్రూప్ టెంపుల్స్ ఈవో రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దాయనకు అంతిమ వీడ్కోలు

- అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- అశేష జనవాహిని మధ్య 5 కిలోమీటర్లు అంతిమయాత్ర

రాయచోటిటౌన్, మే 8 (ఆంధ్రజ్యోతి): ప్రజానాయకుడు, రాయచోటి పెద్దాయన సుగవాసి పాలకొండ్రాయుడుకు గురువారం రాయచోటి నియోజకవర్గ ప్రజలు అంతిమ వీడ్కోలు పలికారు. పట్టణంలోని గాలివీడు రోడ్డులో గల ప్రీతం రెసిడెన్సీ నుంచి మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడి పార్థివదేహాన్ని బస్టాండు, నేతాజీ సర్కిల్, ఠానా సర్కిల్, బండ్లపెంట, మాసాపేట, మునెప్పగారిపల్లె, కోనేటిబుగ్గ, పాతరాయచోటి మీదుగా గౌతమ్ థియేటర్ సమీపంలోని సుగవాసి పాలకొండ్రాయుడు ఘాట్ వద్దకు 5 కిలోమీటర్ల మేర కుటుంబ సభ్యులు, అభిమానుల అశ్రునయనాల మధ్య అంతిమయాత్ర సాగింది. అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ ఎం.వెంకటాద్రి, ఆర్డీవో శ్రీనివాసులు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ నరసింహకుమార్‌ల ఆధ్వర్యంలో పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపి గౌరవ వందనం చేసి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు ముగించారు. కాగా కాగా పాలకొండ్రాయుడు చివరి కోరిక మేరకు ఆయన మృతదేహంపై తెలుగుదేశం పార్టీ జెండా ఉంచి అంత్యక్రియలు చేశారు. అంతిమయాత్రలో ఉమ్మడి కడప జిల్లాలోని పలు నియోజకవర్గాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు రాయచోటి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. కాగా గురువారం ఉదయం మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, తిరుపతి జనసేన పార్టీ నేత హరిప్రసాద్, ఠానా మాజీ అధ్యక్షుడు వేమన సతీశ్, సుండుపల్లె మండల టీడీపీ నేత చప్పిడి మహేశ్‌నాయుడు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ నేత డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డిలు పాలకొండ్రాయుడు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.



తండ్రి మృతదేహం వద్ద పూజలు చేస్తున్న బాలసుబ్రమణ్యం



సుగవాసి పాలకొండ్రాయుడు మృతదేహం వద్ద గాలిలోకి కాల్పులు జరిపి గౌరవవందనం చేస్తున్న పోలీసులు

ఎర్రచందనం కేసులో
ఇరువురికి జైలుశిక్ష



నిందితులు

రాయచోటిటౌన్, మే 8 (ఆంధ్రజ్యోతి): ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో జిల్లా పరిధిలోని మదనపల్లె పట్టణానికి చెందిన ఇరువురు నిందితులకు తిరుపతి ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.6 లక్షల జరిమానా విధించినట్లు ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు తెలిపారు. జిల్లా పరిధిలోని మదనపల్లె పట్టణంలోని రంగారెడ్డి కాలనీకి చెందిన బుక్కే అమరేశ్‌నాయక్, మదనపల్లె పట్టణంలో మోతీనగర్‌కు చెందిన చెన్నూరు నిరంజన్ ఇరువురు కలిసి 2019 సంవత్సరం జూన్ 3వ తేదీ పీలేరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని జాండ్ల గ్రామం పర్వారమాకులపల్లి తాండా దగ్గర కారులో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తుండగా అప్పటి పీలేరు ఎస్ఐ బీఎన్ సురేశ్ సిబ్బందితో కలిసి దాడి చేసి వారిని అరెస్టు చేశారని తెలిపారు. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన పీలేరు ఎస్ఐ కృష్ణయ్య సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. కేసునుఅన్ని కోణాల్లో విచారించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు తిరుపతి జిల్లా అడిషనల్ న్యాయమూర్తి ఎ.నరసింహమూర్తి ఇద్దరు ముద్దాయిలకు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.6 లక్షల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారన్నారు. నిందితులకు శిక్ష పడటంలో కృషి చేసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలకృష్ణమనాయుడు, అప్పటి దర్యాప్తు పోలీసు అధికారులను, కోర్టు అనుసందానం హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులును ఎస్పీ అభినందించారు.

ఇళ్ల నిర్మాణంలో లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి (కలెక్టరేట్), మే 8 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ హౌసింగ్ పథకం కింద ఇళ్ల నిర్మాణాల్లో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాయచోటి, రాజంపేట, మదనపల్లి మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల ఎంపీడీవోలు, హౌసింగ్‌శాఖ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బందితో ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్ల నిర్మాణాల వివరాలను కలెక్టర్‌కు హౌసింగ్ శాఖ పీడీ సాంబశివయ్య వివరించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది జూన్ నుంచి ఈ ఏడాది మే వరకు జిల్లాలో పూర్తవ్వాల్సిన ఇళ్లు 12,571 ఉండగా అందులో 5,232 పూర్తయ్యాయని, మిగిలిన ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్‌శాఖ సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందించే అదనపు ఆర్థిక సహాయాన్ని అందుకున్న లబ్ధిదారులపై దృష్టి సారించి వారి ఇళ్లను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వారంలో రెండు రోజులు ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష నిర్వహించాలని హౌసింగ్ శాఖ ఈఈలను ఆదేశించారు.

నేడు ఒబెరాయ్ బృందం రాక

హార్సిలీహిల్స్‌ను సందర్శించిన సబ్ కలెక్టర్

బి.కొత్తకోట మే 8 (ఆంధ్రజ్యోతి): బి.కొత్తకోట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌లో మదనపల్లె సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ గురువారం పర్యటించారు. హిల్స్‌లో ఒబెరాయ్ స్టార్ హోటల్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని మరోసారి పరిశీలించారు. గతంలో 19.80 ఎకరాల భూకేటాయింపునకు సంబంధించిన డాక్యుమెంట్లను, ప్రభుత్వ ఉత్తర్వులను పరిశీలించారు. రెండు రోజుల క్రితం ఆంధ్రజ్యోతిలో 'హిల్స్‌లో అభివృద్ధి జాడేది..'అన్న శీర్షికన వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై కలెక్టర్ స్పందించారు. సబ్ కలెక్టర్ మేఘస్వరూప్‌ను హిల్స్‌కు పంపించి భూకేటాయింపునకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. శుక్రవారం ఒబెరాయ్ సంస్థ ప్రతినిధులు హార్సిలీహిల్స్‌కు చేరుకుని మరోసారి నిర్మాణ పనులకు సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలించనున్నట్లు సమాచారం అయితే హార్సిలీహిల్స్‌లో సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ పర్యటన, శుక్రవారం ఒబెరాయ్ సంస్థ ప్రతినిధుల పర్యటన గురించి కానీ స్థానిక తహసీల్దార్ అజారుద్దీన్ నోరు మెదపకపోవడం గమనార్హం.



నేడు అంకాళమ్మ తిరునాళ్లు

రైల్వేకోడూరు, మే 8(ఆంధ్రజ్యోతి): రైల్వేకోడూరు పట్టణంలోని బలిజవీధిలో వెలసిన అంకాళమ్మతల్లి తిరునాళ్లను ఈనెల 9 నుంచి 13 వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 9న వినాయకుని పూజ, అదేరోజు అమ్మవారు జల్ది కార్యక్రమం ఉంటుందన్నారు. 11న పరుశురాముని జయంతి ఉంటుందన్నారు. 12న అంకాళమ్మ దేవస్థానంలో రక్తకపిలి, 13న పూల కపిలి, పెద్ద ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు వివరించారు.

ఆలయానికి ఫ్యాన్ వితరణ

నందలూరు, మే 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగిరెడ్డిపల్లె డీఎంసీ రహదారి వద్ద వెలసిన ముత్తుమారెమ్మతల్లి దేవస్థానానికి ఫ్రెండ్స్ టీస్టాల్ యజమాని మన్నీలవాండ్ల హర్ష గురువారం సీలింగ్ ఫ్యాన్‌ను వితరణ చేశారు. ఆలయ ధర్మకర్త స్వామి ఏలుమల్లై, భాస్కర్, నాగిరెడ్డిపల్లె గ్రామ యువత, వీరబల్లె జయకుమార్ రెడ్డి, మున్నా, ఎలక్ట్రీషియన్ పవర్ సుధ, బన్ని, మురళి పాల్గొన్నారు.

గారాలమడుగు రీసర్వే ప్రారంభం

పుల్లంపేట, మే 8 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గారాలమడుగు, పుత్తనవారిపల్లె రెవెన్యూ గ్రామాల్లో రీసర్వే పనులను గురువారం తహసీల్దారు అరవింద కిషోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ విలేజ్‌లో ఉన్న ప్రతిరైతుకూ భూమికి హద్దులు చూ=పిస్తున్నామన్నారు. రెండు రోజులు ముందుగానే రైతులకు తెలియజేస్తామని, ఆ సమయంలో రైతులు వచ్చి సర్వేకు సహకరించాలన్నారు. సర్వేయర్ శ్రీరాములు, వీఆర్వో మల్లి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట

సిద్దవటం, మే 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కడప - చెన్నై జాతీయ రహదారి సమీపాన కనుమలోపల్లె రెవెన్యూ గ్రామం సర్వేనంబరు 44 కామాక్షిదేవి గుడి ఎదురుగా డీకేటీ పొలంలో అక్రమ నిర్మాణాలను గురువారం రెవెన్యూ సిబ్బంది అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఐ ప్రసాద్ మాట్లాడుతూ డీకేటీ భూమిని వ్యవసాయానికి మాత్రమే ఉపయోగించుకోవాలని, ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదన్నారు. కార్యక్రమంలో వీఆర్వో శివశంకర్, వీఆర్ఏ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పేదల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

సిద్దవటం, మే 8 (ఆంధ్రజ్యోతి) : టీడీపీతోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు హరి అన్నారు. గురువారం మొహిద్దీన్‌సాహెబ్ పల్లెలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సారథ్యంలో ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీల కుటుంబాలకు న్యాయం జరుగుతుందన్నారు. నామినేటెడ్ పదవుల్లో అన్ని సామాజిక వర్గాలవారికి న్యాయం జరిగే విధంగా వారు చొరవ తీసుకుంటున్నారన్నారు.

'సమ్మెను జయప్రదం చేయాలి'

రామాపురం, మే8(ఆంధ్రజ్యోతి): కార్మికులకు కనీస వేతనంగా రూ.26 వేలు చెల్లించాలని కోరుతూ మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. రామాంజులు పిలుపునిచ్చా రు. గురువారం ఆయన మండల కేం ద్రంలో రైతు సంఘం ఉపాధ్యక్షుడు నాగబసిరెడ్డి, కార్మికులతో కలిసి సమ్మె బుక్‌లెట్స్ విడుదల చేశారు.

కొత్తపల్లె చెరువు కబ్జా

- 80 ఎకరాలకు పైగా ఆక్రమణ
- అక్రమంగా మట్టి తవ్వకాలు
- అధికారులకు మామూళ్లు

పుల్లంపేట, మే 8 (ఆంధ్రజ్యోతి): 'కబ్జా... కబ్జా... కబ్జా...' పుల్లంపేట మండలంలో ఎక్కడ చూసినా కబ్జాలే.. కబ్జాలను అడ్డుకోవాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో మునిగితేలుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జాదారుల చేతుల్లో ఉండిపోయాయి. అది ప్రభుత్వ భూమి అయినా గతంలో పనిచేసిన అధికారులు ఎంచక్కా ఆన్‌లైన్ చేసేశారు. ప్రస్తుతం కూడా ఆక్రమణలు జోరందుకుంటున్నా ప్రభుత్వ భూముల ఆక్రమణలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు కబ్జాదారుల పట్ల ఎందుకు ప్రేమ చూపిస్తున్నారో అర్థం కాని ప్రశ్న. ప్రభుత్వ భూములు కబ్జా అయి ఉంటే రెవెన్యూ అధికారుల పాత్ర ఉండకుండా ఉంటుందా... ప్రభుత్వ భూములే కాకుండా చెరువులను కూడా చరపడుతున్నారు. చెరువుల్లో సగభాగం ఆక్రమణలు చేసినా పట్టించుకోకపోవడం విచారకరం. పుల్లంపేట మండలంలోని కొత్తపల్లె చెరువు కింద కొత్తపల్లె అగ్రహారం, కొమ్మివారిపల్లె, చొప్పావారిపల్లె తదితర గ్రామాలకు చెందిన రైతులు పంటలు పండించుకుంటారు. ఈ చెరువుకు సుమారు 200 ఎకరాలకు పైగా విస్తీర్ణం ఉంది. కాగా గత కొంతకాలంగా చెరువులో ఆక్రమణలు మొదలయ్యాయి. గతంలో కొత్తపల్లె గ్రామస్థులు చెరువు ఆక్రమణపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు కూడా చేశారు. అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ ఆక్రమణలు ఎక్కువయ్యాయి. ప్రస్తుతం సుమారు 80 ఎకరాల్లో చెరువును ఆక్రమించి పంటలు సాగు చేస్తున్నారు. అంతేగాకుండా చుట్టూ కంచె వేసి అరటి పంటను సాగు చేస్తన్నారు. చెరువుల్లోనే ఏకంగా బోర్లు కూడా వేశారు. విద్యుత్ కనెక్షన్ తీసుకుని దర్జాగా పంటలు సాగు చేస్తున్నారు. ఆక్రమణులను అడ్డుకోకుంటే భవిష్యత్‌లో చెరువు ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణలు అటుంచితే



కొత్తపల్లె చెరువును ఆక్రమించి అరటి సాగు చేసిన దృశ్యం





చెరువులో వేసిన బోరు.. చెరువులో అక్రమ తవ్వకాలు చేపట్టడంతో ఏర్పడ్డ గోతులు

చెరువులో మట్టి తవ్వకాలు ఎక్కువయ్యాయి. నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. చెరువులో ఏడడుగులకు పైగా మట్టి తవ్వకం చేపట్టడంతో చెరువులో నీరు నిలిచే అవకాశం లేకుండా పోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల చెరువులో మట్టిని ఇష్టానుసారంగా తవ్వడంతో పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. రాజంపేటకు చెందిన ఒక డాక్టర్‌కు ఇక్కడ పొలం ఉండడంతో పొలానికి మట్టి తోలేందుకు ఓ నాయకుడు దందా చేపట్టి రెవెన్యూ అధికారులకు ముడుపులు ఇచ్చినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటాం

ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటామని తహసీల్దారు అరవిందకిషోర్ తెలిపారు. తమకు ఆక్రమణలు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఇరిగేషన్ అధికారులకు లెటర్ పెట్టామన్నారు.సర్వే చేపట్టి ఆక్రమణలపై చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ సిబ్బంది ముడుపులు తీసుకున్నట్లు ఆధారాలు చూపితే ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.

పెనగలూరులో వర్షం

పెనగలూరు, మే 8 (ఆంధ్రజ్యోతి):ఉపరితల ఆవర్తన కారణంగా గురువారం సాయంత్రం మండలంలోని కొన్ని ప్రాంతాల్లో ఓ మోస్తారు వర్షం కురిసింది. సాయంత్రం 5 గంటల నుంచి వాతావరణం ఒక్కసారిగా చల్లబడిపోయింది. ఉరుములు, మెరుపులు భారీగా కనిపించినా వర్షం మాత్రం అంతంత మాత్రంగానే కొద్దిసేపు కురిసి ఆగిపోయింది.

ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ర్యాలీ

రాజంపేట, మే 8 (ఆంధ్రజ్యోతి): భారత సైన్యం సౌర్యాన్ని స్మరించుకుంటూ దేశభక్తిని చాటుతూ అన్నమాచార్య విశ్వవిద్యాలయం గురువారం ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు, విభాగాధిపతులు, అనుబంధ విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ ఇ.సాయిబాబారెడ్డి, రిజిస్ట్రార్ ఎన్.మల్లికార్జునరావు, ప్రిన్సిపాల్ ఎస్ఎంవీ నారాయణ మాట్లాడుతూ భారత సైనికుల ధైర్యం, భారతదేశ బలాన్ని ప్రపంచానికి చాటుతుందని ప్రశంసించారు. భారతదేశం ఎల్లప్పుడు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏకమై నిలుస్తుందని, తన సార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచం ఒకే స్వరంతో ఉండాలని, శాంతి పరిరక్షణకు అంతర్జాతీయ మద్దతు అవసరమని తెలిపారు. సైనిక బలగాలకు ప్రతిజ్ఞరూ మద్దతు తెలపాలన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అన్నమాచార్య విశ్వవిద్యాలయ యాజమాన్యం, విద్యార్థులు

భారత సైన్యానికి జేజేలు: సీపీఐ

నందలూరు, మే 8 (ఆంధ్రజ్యోతి) : 'పాకిస్థాన్ ఉగ్రవాదుల స్థావరాలపై దాడిచేసి ధ్వంసం చేసిన భారత సైన్యానికి జేజేలు' అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుజ్జల ఈశ్వరయ్య అన్నారు. గురువారం సీపీఐ అన్నమయ్య జిల్లా సమితి సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యుడు మండెం సుధీర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గుజ్జల ఈశ్వరయ్య మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టి భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై దాడిచేసి ధ్వంసం చేయడం మన సౌర్యానికి అద్దంపట్టే చర్య అన్నారు. ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రతిఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్.వెంకటశివ, అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్, కార్యవర్గ సభ్యులు సిద్దిగల శ్రీనివాసులు సుధీర్, మురళీ, చిన్నయ్య, రైతుసంఘం జిల్లా కార్యదర్శి వంగిమల రంగారెడ్డి పాల్గొన్నారు.

రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఓబులవారిపల్లె, మే 8 (ఆంధ్రజ్యోతి) : మైనార్టీ రుణాలకు అర్హులైన యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో మల్‌రెడ్డి తెలిపారు. కిరాణ షాపు, పాన్‌షాపు, చికెన్, మటన్, ఫ్రూట్స్, కూరగాయల అమ్మకాలు, ఎలక్ట్రికల్ రిపేర్, సైకిల్‌షాపు వంటి వాటిని ఏర్పాటు చేసుకునేందుకు రూ.లక్ష వరకు రుణం ఉంటుంది. అలాగే ఏసీ రిపేరు వర్క్, ఆటో మొబైల్ స్పేర్ యూనిట్, బ్యాటరీ సర్వీసింగ్‌సెల్, మొబైల్ రిపేరు, ఫుట్‌వేర్‌షాపు, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటిపార్లర్ తదితర పథకాల వరకు రూ.3 లక్షల వరకు రుణాలు పొందవచ్చునన్నారు. అలాగే ఆటోమొబైల్, జనరిక్ మెడికల్‌షాపు, ఫిట్‌నెస్ సెంటర్ ఏర్పాట్లకు రూ.8 లక్షల వరకు రుణాలు పొందడానికి అవకాశం ఉందని, అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు.

శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

రాయచోటిటౌన్, మే8(ఆంధ్రజ్యోతి): మదనపల్లె పట్టణంలో ఈ నెల 17 నుంచి 26వ తేదీ వరకు జరగనున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విద్య, వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్నకుమార్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీ. హరిప్రసాద్, షేక్. జాబీర్ పిలుపునిచ్చారు. గురువారం వారు కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధి అవకాశాల కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయింట్ అన్నమయ్య జిల్లా, రాజంపేట మండలం, Indluvaripalli (Vi&Post), Door No.9.130, ఇంటిలో నివాసయుండు, Ummadi Madhu Sudhan Reddy, S/o. U.Narasa Reddy, దస్తావేజు నెం.1161/1997, గల ఒరిజినల్ పత్రములను Sai Nagar to Xerox shop వద్ద దారిపోయినది. ఇందురీత్యా నాన్ ట్రేషబుల్ సర్టిఫికేట్స్ నెం.MLDO 12500516014, Dt.07-04-2025 రాజంపేట పోలీస్ వారు తగు విచారణ జరిపి నా కక్షిదారునికి ఇచ్చినారు. పై తెలిపిన దస్తావేజు నెం.1161/1997 గల ఒరిజినల్ పత్రములు ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు. తెలియజేసిన వారు తగు బహుమతిని పొందగలరు.

షెడ్యూలు : అన్నమయ్య జిల్లా, రాజంపేట మండలం, Survey No.915/5B and 915/6, extent 0.04 cents, Document No.1161/1997, dated: 04-10-1997 ఏరియా 4th Ward, Yerraballi, Rajampet City, Rajampet Municipality, Rajampet Mandal, SRO Rajampet గల జాగా, హద్దుల, కొలతల వివరం తూర్పు: పోలి అనూరాధ జాగా, పడమర: బి.కన్యకా పరమేశ్వరికి చెందిన మిద్దె ఇల్లు, ఉత్తరం: 16 లింకులు వెడల్పు గల రోడ్డు, దక్షిణం: బృందావనం అపార్ట్‌మెంట్స్.

P.Bharath Kumar Reddy, M.Tech., LLB., LL.M., Advocate, Rajampet, Cell : 90103 69010

సీహెచ్‌వోల సమస్యలు పరిష్కరించాలి : సీపీఎం

రాయచోటి(కలెక్టరేట్), మే8(ఆంధ్రజ్యోతి): సీహెచ్‌వోల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పీ.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం నేషనల్ హెల్త్ మిషన్‌లో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న సీహెచ్‌వో (ఎంఎల్‌హెచ్‌పీ)లు చేపట్టిన సమ్మెకు సంఘీభావం తెలిపారు. అదేవిధంగా ఏపీ ఐక్య ఉపాధ్యాయ సంఘం (యూటీఎఫ్), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), ఆంధ్రప్రదేశ్ వ్యవసాయక కార్మిక సంఘం (ఏపీఏడబ్ల్యుయూ)నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి జాబీర్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న, జిల్లా అధ్యక్షుడు నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుధాకర్ శుక్రవారం కలెక్టరేట్ ఎదుట సీహెచ్‌వోలు చేపట్టిన నిరవధిక దీక్షా శిబిరంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌హెచ్‌ఎంలోని క్యాడర్లకు ఎంటీఎస్ అమలు చేయకుండా వివక్ష చూపుతోందన్నారు. 2022 వరకు రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లోని కాంట్రాక్టు ఉద్యోగులతో సమానంగా ఎన్‌హెచ్‌ఎంలోని అన్ని క్యాండర్లకు ఎంటీఎస్ అమలు చేసేందన్నారు. హెచ్‌ఆర్ పాలసీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.



దీక్షలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

సమ్మెకు ఏఐటీయూసీ మద్దతు

సీహెచ్‌వో(ఎంఎల్‌హెచ్‌పీ)ల సమ్మెకు ఏఐటీయూసీ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ మాట్లాడుతూ ఎంఎల్‌హెచ్‌పీల వేతన పెంపు, హెచ్‌ఆర్‌పాలసీ,ఇన్సెంటివ్ బకాయిల చెల్లింపు తదితర సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేశ్‌కుమార్, ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యుడు తోపు కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.



సేంద్రియ సేద్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం

రామాపురం, మే8(ఆంధ్రజ్యోతి): సేంద్రియ సేద్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఏవో నాగమణి అన్నారు. స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయశాఖ, వెలుగు డిపార్టుమెంట్, ప్రకృతి వ్యవసాయ డిపార్టుమెంట్ సమన్వయంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేంద్రియ సేద్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని, భవిష్యత్ తరాల కోసం రసాయన ఎరువులను తగ్గించి ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు. మండల పరిధిలోని 30 వీవోల అధ్యక్షులు, యానిమేటర్స్, సీసీలు సచివాలయం వీఏఏలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ మధుకర్ మాట్లాడుతూ ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. వెలుగు ఏపీఎం దేవసేన మాట్లాడుతూ రసాయనిక వ్యవసాయం వల్ల షుగర్, బీపీలతో పాటు క్యాన్సర్ కూడా వస్తుందని, ఇవి తగ్గాతలంటలే సమతుల్యమైన ఆహారం తీసుకోవాలన్నారు. యాంకర్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ఏ గ్రేడ్ మోడల్స్ ఏటీఎం మోడల్స్‌పై అవగాహన కల్పించారు. సూరం శ్రీదేవి, సుధాకర్‌రెడ్డి, వెలుగు సీసీలు, వీవోఏలు, వీప అధ్యక్షులు, సచివాయలం వీఏఏలు, ఏఈవోలు కవిత, ప్రభంజని, సిబ్బంది పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లె: ప్రకృతి వ్యవసాయంపై ప్రతి రైతుకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో ఉషారాణి పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీవో సభాభవనంలో వ్యవసాయం ఉద్యానవన మహిళా సమైఖ్యలకు సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం పోస్టల్ ఆవిష్కరించారు. ఎన్ఎఫ్ఏ యశోద, హరిప్రియ, భావన, ఏపీయం నిరంజన్, ఎంపీలు సరస్వతి, రమణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చంద్రమోహన్, నాగమణి, గంగిరెడ్డి, రైతులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

వీరబల్లి: రైతులకు పురుగు మందులు లేని ప్రకృతి వ్యవసాయం ఎంతో లాభదాయకమని మండల వ్యవసాయాధికారిణి స్వాతి అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలోని సభాభవనంలో ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన సమవేశంలో ఆమె మాట్లాడారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

సిద్దవటం, మే 8 (ఆంధ్రజ్యోతి) : చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, పొలిట్‌బ్యూరో స భ్యుడు శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మాధవరం-1 ఎస్‌కేఆర్ నగర్ గ్రామంలో టీడీపీ నేత జింకా శ్రీనివాసులు కుటుంబంలో జరిగిన వివాహ రిసెప్షన్‌కు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతామన్నారు. పద్మశాలీల సామాజిక వర్గానికి టీడీపీ ప్రభుత్వం అండగా నిలుస్తుంద న్నారు. అనతరం మాధవరం టీడీపీ నేత రాజారాం స్వగృహానికి వెళ్లి తేనేటి విందు స్వీకరించారు. టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి నాగమునిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మూడు చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు: ఎస్ఐ

ఓబులవారిపల్లె, మే 8 (ఆంధ్రజ్యోతి) : మండల పరిదిలో జాతీయ రహదారి వెంట భద్రత దృష్ట్యా మూడు చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, అక్రమ రవాణా, దొంగతనాలు వంటి కేశ్‌లను ఛేదించడం కోసం రెడ్డిపల్లె చెరువుకట్ట ప్రాంతంలోని చిన్నఓరంపాడు క్రాస్‌రోడ్డు పరిధిలోను, అలాగే మంగంపేట పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ మహేష్ తెలిపారు. అనుమానిత వ్యక్తులు తారస పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని జీపు, ఆటో చోదకులకు తెలిపారు.

కన్యకాపరమేశ్వరి ఆలయానికి భూమిపూజ



ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే, ముక్కా రూపానందరెడ్డి

రైల్వేకోడూరు, మే 8(ఆంధ్రజ్యోతి): కన్యకాపరమేశ్వరి నూతన ఆలయానికి ఆర్యవైశ్య సం ఘం నాయకులు గురువారం భూమిపూజ చేశారు. తొలుత బాలాలయంలో అమ్మవారికి అర్చకులు శరవణ స్వామి ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టీడీపీ ఇన్‌చార్జ్, కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, టీడీపీ నాయకురాలు ముక్కా వరలక్ష్మి, కూటమి నాయకులు పోతురాజు నవీన్, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గునిశెట్టి రమేష్, జిల్లా ఆర్యవైశ్య సం ఘం మాజీ అధ్యక్షుడు మేడా వెంకటసుబ్బయ్య, పెడబల్లె సుందర్‌రాజ, యు వ ఆర్యవైశ్య సంఘం నాయకులు పెడబల్లె శరత్, కలపాటి శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రకృతి విపత్తులపై అవగాహన

సిద్దవటం, మే 8 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు కడప - చెన్నై జాతీయ రహదారిలో ఉన్న హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌లో గురువారం మాక్‌డ్రిల్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ రామక్రిష్టారెడ్డి మాట్లాడుతూ విపత్కర పరిస్థితుల్లో అగ్నిమాపక ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడ్డవారిని సకాలంలో అంబులెన్స్ ద్వారా వైద్యశాలకు తరలించి ప్రాణాలు కాపాడడం లాంటి వాటిపై సంబంధిత విభాగాల సిబ్బంది స్పందించే విధానంపై మాక్‌డ్రిల్ ప్రోగ్రాంలో అవగాహన కల్పించారు. డీజీఎం ఓబయ్య, డిపో మేనేజర్ సతీష్ కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, వైద్యాధికారి డాక్టర్ శివకుమార్, అగ్నిమాపక సిబ్బంది, సిద్దవటం, ఒంటిమిట్ట పోలీసులు పాల్గొన్నారు.

'పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న పాలకొండ్రాయుడు'

సిద్దవటం, మే 8 (ఆంధ్రజ్యోతి): పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ప్రజా నాయకుడు పాలకొండ్రాయుడు అని రాజంపేట పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య కొనియాడారు. గురువారం పాలకొండ్రాయుడి మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చివరి నిమిషం వరకూ ప్రజాసేవలో కొనసాగిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో పూల బాబు, గువ్వలచెరువు సర్పంచ్ ప్రతినిధి మాదరాసు మురళీకృష్ణ, మాధవరం టీడీపీ యూనిట్ ఇన్‌చార్జి గుండ్ల నాగేంద్రబాబు, సిద్దవటం టీడీపీ యూనిట్ ఇన్‌చార్జి పుత్తా శివానంద్ పాల్గొన్నారు.

12, 13 తేదీల్లో గాలివీటమ్మ తిరునాళ్లు

గాలివీడు, మే8(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పవిత్ర కుషావతి నదీ తీరాన వెలిసిన గాలివీటమ్మ తిరునాళ్ల ఈ నెల 12, 13వ తేదీల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ తేదీ సిద్దలకూడు నైవేద్యంతో తిరునాళ్లకు అంకురార్పణ చేసి అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, విశేష పూజలు, గొలిపే చాందినీ బండ్ల ఊరేగింపుతో నిండు తిరునాళ్లగా మారుతుందన్నారు. 13వ తేదీ ఉదయం మహిళలు బోనాల రూపంలో మొక్కులు చెల్లించుకుని ఆసాధుని కథతో తిరునాళ్ల ఘట్టం చివరి అంకానికి చేరుకుంటుందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 7 నుంచి 11వ తేదీ వరకు అమ్మవారిని సోలెం గ్రామాల్లో తిప్పనున్నట్లు వారు తెలిపారు.

కమిటీలతో కాలయాపన తగదు

సంబేపల్లె, మే8(ఆంధ్రజ్యోతి): 5 సంవత్సరాలుగా జేఎల్‌యం గ్రేడ్-2ల విషయంలో విద్యుత్‌శాఖ నిర్లక్ష్యం వహిస్తోందని, కమిటీలతో కాలయాపన తగదని గ్రామ, వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చెల్లారెడ్డి ప్రతాప్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. 11-1-2024వ తేదీన హెచ్‌ఆర్ కమిటీ మినిట్స్ మీటింగ్‌లో ఒప్పందం కుదుర్చుకున్న మెడికల్, కన్వేయన్స్ అలవెన్సులు ఇప్పటలి వరకు తమకు చెల్లించలేదని తెలిపారు. ఆ తేదీ నుండే బకాయిలతో సహా కలిపి చెల్లించాలని డిమాండ్ చేశారు. బదిలీల విషయంలో ఈపీడీసీఎల్ డిస్కమ్ తరహాలో ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా ఎలాంటి అవినీతికి చోటు చేకుండా బదిలీలు జరపాలని కోరారు. నూతన సర్వీస్ రూల్స్‌కు పూర్తిగా వ్యతిరేకమని, అసలు నూతన రూల్స్ ఎందుకు తమకు ఇస్తున్నారో తెలపాలని యాజమాన్యాన్ని కోరారు. సచివాలయం నియామకాల్లో తమతో పాటు నియమించబడ్డ మిగతా ఉద్యోగులకు వారి మాతృశాఖ నూతన సర్వీస్ రూల్స్ ఇవ్వలేదని, కేవలం విద్యుత్‌శాఖ మాత్రమే ఇలా చేయడం అన్యాయమని తెలిపారు. పాత సర్వీస్ రూల్స్ అనుసరించి ప్రమోషన్‌లు ఇవ్వాలని, కమిటీలు వేసే కాలయాపన చేయడం తగదని, ఉద్యోగాల్లో ఇప్పటికే తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. వ్యతిరేకంగా మారక ముందే యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

వైభవంగా గంగమ్మ జాతర



చిట్వేలిలో నిర్వహించిన గంగమ్మ జాతర సందర్భంగా ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

చిట్వేలి, మే 8 (ఆంధ్రజ్యోతి) :మండల కేంద్రం చిట్వేలిలో గంగమ్మతల్లి జాతర గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు ఉదయం అమ్మవారు మేళతాళాల మధ్య పోతులరాజు ఊరేగింపుతో స్థానిక స్టేట్ బ్యాంకు వద్ద ఏర్పాటు చేసిన ఆలయానికి చేరుకుంది. భక్తులు అమ్మవారికి బలిదానాలు చేసి బోనాలు సమర్పించారు. మధ్యాహ్నం ఆసాదులు బలిచాట పట్టి ఊరి పొలిమేర మొత్తం బలి తిరిగారు. సాయంత్రం పందారపు బండ్లు కట్టి భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ పెద్దల పర్యవేక్షణలో కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎస్ఐ రఘురాం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు. భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు, పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
రాజంపేట - A.C.O.: 99854 11312 రాయచోటి - A.C.O.: 63006 38887 రాయచోటి - S.R.: 99858 65573 రైల్వేకోడూరు - S.R.: 98854 12462 D.C.M. : 99854 11184

రహదారుల భద్రతకు పటిష్ట చర్యలు : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి (కలెక్టరేట్), మే 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రహదారుల భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి రహదారుల భద్రత సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023లో మొత్తం 699 ప్రమాదాలు జరగ్గా 367 చనిపోయారని, 910 మంది గాయపడినట్లు తెలిపారు. 2024లో 649 ప్రమాదాల్లో 356 మరణాలు, 825 మందికి గాయాలయ్యాయన్నారు. 2025లో ఇప్పటి వరకు మొత్తం 253 ప్రమాదాలు జరగ్గా 123 చనిపోయారని, 272 మంది గాయపడినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రత్యేక దృష్టి సారించి రోడ్లలో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ వారి కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకుని వాహనాలు నడపాలని, బయటికి వెళ్లి తిరిగి వచ్చేలా జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లాలో ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను మరింత కఠినతరం చేయాలన్నారు. అతి వేగం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, బస్సులు ఇతర వాహనాల్లో అధిక లోడుతో సరుకు, ఇతర సామాగ్రి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖాధికారులను ఆదేశించారు. డ్రంకెన్ డ్రైవ్ కేసులను ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలో హిట్ అండ్ రన్ 24 కేసులకు పరిహారం ఇంకా మంజూరు చేయాల్సి ఉందని, ఈ విషయంలో 15 రోజుల్లోగా పరిహారం మంజూరుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియాదేవి, ఆర్డీవో శ్రీనివాస్, అడిషినల్ ఎస్పీ వెంకటాద్రి, ఆర్‌అండ్‌బీ జిల్లా అధికారి సహదేవరెడ్డి, జిల్లా రవాణా అధికారి ప్రసాద్, ఎంవీఐలు, పోలీసు అధికారులు, డీఎస్పీలు, ఎన్‌హెచ్‌ఏఐ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యం, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీ.. వ్యక్తి మృతి



మృతి చెందిన నరసింహులు (ఫైల్)

బద్వేలు టౌన్, మే 8 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో గందంశెట్టి నరసింహులు (68) అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బద్వేలు పట్టణంలో చోటు చేసుకొంది. వివరాల్లోకి వెళితే.. ఇరిగేషన్ శాఖలో నరసింహులు వాచ్‌మెన్‌గా పనిచేస్తూ పదవీ విరమణ పొందాడు. పోస్టాఫీసులో పని నిమిత్తం గురువారం ఉదయం గానుగపెంట నుంచి ఆర్టీసీ బస్సులో బయలుదేరి బద్వేలుకు వచ్చి బస్టాండ్‌లో దిగాడు. నరసింహులు నడుచుకుంటూ చిన్నగా వస్తుండగా అదే బస్సు మళ్లీ బస్టాండు నుంచి వస్తుండగా మలుపు తిరిగే దగ్గర ఢీకొని ముందు టైర్ తలపై ఎక్కడంతో నరసింహులు అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో 20 నిమిషాలపాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న బద్వేలు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రధాన రహదారుల్లో తోపుడు బండ్లు రోడ్డుకు అడ్డదిడ్డంగా పెట్టి వ్యాపారాలు చేస్తుండటంతో ఈ ప్రమాదం చోటు చేసు కొందని బంధువులు ఆరోపిస్తు న్నారు. ఆర్టీసీ డీఎం సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె కలరు. బంధువులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రేపటి నుంచి రామాపురంలో బ్రహ్మోత్సవాలు



ఆలయ ముఖద్వారం



మాట్లాడుతున్న ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సాయినాథ్‌శర్మ

కమలాపురం రూరల్, మే 8 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రామాపురంలో వెలసిన మహాలక్ష్మి మోక్ష నారాయణస్వామి, శ్రీవల్లి దేవసేన సమేత ద్వికంధర షణ్ముఖ సుబ్రమణ్యేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు కాశీభట్ల సత్యసాయినాథ్‌శర్మ వెల్లడించారు. ఐదు రోజుల పాటు గుంటూరుకు చెందిన వేద పండితుల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

రిమ్స్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా జమున



కడప సెవెన్‌రోడ్స్, మే 8 (ఆంధ్రజ్యోతి): రిమ్స్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ జమున గురువారం బాధ్యతలు చేపట్టారు. ఒంగోలు సర్వజన ఆసుపత్రిలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ జమునను డీఎంఈ ఆదేశానుసారం కడప రిమ్స్ వైద్యకళాశాల ప్రిన్సిపాల్‌గా నియమించారు. ఈ మేరకు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటర్ డిప్యూటీ కలెక్టర్ రంగస్వామితో పాటు, సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ విజయ భాస్కర్, విద్య వైద్య, వైద్యేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. రిమ్స్ వైద్యకళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసిన డాక్టర్ సురేఖ నంద్యాల మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బదిలీపై వెళ్లారు.

పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి



విద్యాశాఖాధికారులతో మాట్లాడుతున్న డీఆర్‌వో మధుసూదన్‌రావు

రాయచోటి (కలెక్టరేట్), మే 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈనెల 12 నుంచి 20వ తేదీ వరకు ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో ఇంటర్మీడియట్, జిల్లా విద్యాశాఖ కమిటీ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 37 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 13,978 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్షా కేంద్రాల్లో ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఇంటర్మీడియట్ ప్రశ్నపత్రాలను భద్రపరిచిన స్ట్రోరేజ్ పాయింట్ల వద్ద కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని సూచించారు. సమావేశం లో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, డీఈవో, పోలీసు, రెవెన్యూ, ఆర్టీసీ, మెడికల్, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



సంఘటన స్థలంలో మృతిచెందిన మహిళ

కమలాపురం రూరల్, మే 8 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పందిళ్లపల్లె గ్రామ సమీపంలో ఉన్న కోర్‌లాజిస్టిక్ కంపెనీ వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో నంద్యాల నిర్మల (40) అనే మహిళ మృతి చెందింది. ఎస్‌ఐ విద్యాసాగర్‌రావు వివరాల మేరకు... గురువారం సాయంత్రం 4.30 గంటలకు కడప వైపు నుంచి వస్తున్న కారును ఎర్రగుంట్ల వైపు నుంచి వస్తున్న తుఫాన్ వాహనం ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఎర్రగుంట్ల టౌన్ క్రాంతినగర్‌కు చెందిన నంద్యాల నిర్మల అక్కడికక్కడే మృతి చెందారు. అదేకారులో ఉన్న ఆమె భర్తకు, ఇద్దరు చిన్నపిల్లలకు స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. తుఫాన్ డ్రైవర్ చెప్పలి నరసింహులు గాయపడినట్లు సమాచారం. గాయపడిన వారిని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఆలయ సమస్యలను పరిష్కరిస్తాం

● ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబరు



మట్లాడుతున్న టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

జమ్మలమడుగు మే 8 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగులోని పురాతన నారాపురం వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో గత కొంత కాలంగా నెలకొన్న సమస్యలను టీటీడీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భూపేష్ రెడ్డి భక్తులకు హామీ ఇచ్చారు. గురువారం వారు ఆలయాన్ని సందర్శించారు. ముందుగా శ్రీవారి సన్నిధిలో పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 10 నుంచి ప్రారంభమయ్యే వార్షిక బ్రహోత్సవాలకు సంబంధించి ఏర్పాట్లపై ఆరా తీశారు. డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఎస్‌ఐలు రామక్రిష్ణ, హైమావతి, కూటమి నాయకులు గోనా పురుషోత్తరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో...

కడప (క్రైం), మే 8 (ఆంధ్రజ్యోతి): కడప నగరం సైనిక్ నగర్ సమీపంలో రోడ్డు పై నడుచుకుంటూ వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తిని వాహనం ఢీ కొనడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు ట్రాఫిక్ సీఐ జావేద్ తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు 55 సంవత్సారాలు ఉంటుందని, మెడలో నలుపు, ఎరుపు కాసీ దారం ఉందన్నారు. పోస్టు మార్టం నిమిత్తం మృత్యదేహన్ని రిమ్స్‌కు తరలించినట్లు తెలిపారు. ఇతర వివరాలకు 9121100539 ఫోన్ చేసి మరింత సమాచారం తెలుసుకోవాలని సూచించారు.

బైకుల దొంగ అరెస్టు

● రూ.10 లక్షల విలువ చేసే ద్విచక్ర వాహనాలు స్వాధీనం



విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

జమ్మలమడుగు మే 8 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు రైల్వేస్టేషన్ వద్ద ముత్యాలపాటి దాదావలి బాషా అనే బైకుల దొంగను అరెస్టు చేసినట్లు డీఎస్పీ వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం సాయత్రం అర్బన్ పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన దాదావలిబాషా బైక్‌మెకానిక్‌గా పనిచేసేవాడు. జల్సాలకు అలవాటుపడి చోరీలకు పాల్పడేవాడు. ఈ నేపథ్యంలో తమ సిబ్బంది రైల్వేస్టేషన్ వద్ద వాహన తనిఖీ చేస్తుండగా ద్విచక్రవాహనంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తుండగా అదుపులోకి తీసుకొని విచారించారు. గత కొన్ని నెలల నుంచి రైల్వేస్టేషన్ వద్ద ద్విచక్ర వాహనాల చోరీ చేసినట్లు అంగీకరించాడు. 16 ద్విచక్రవాహనాలు, రెండు వాహనాల విడి భాగాలు అమ్ముకున్నట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ.10 లక్షలు అవుతుందని డీఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో సీఐలు లింగప్ప, ఎస్సైలు హైమావతి, రామక్రిష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

మందులతో మాగబెడితే కఠిన చర్యలు

● జిల్లా ఆహార భద్రతా అధికారి



మండీలో తనిఖీలు చేస్తున్న జిల్లా ఆహార భద్రత ప్రమాణాల శాఖాధికారి షమీమ్‌బాషా

రాయచోటిటౌన్, మే 8 (ఆంధ్రజ్యోతి): మామిడి కాయలను మందు పెట్టి మాగబెట్టి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఆహార భద్రతాధికారి షమీమ్‌బాషా హెచ్చరించారు. గురువారం ఆయన జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆదేశాల మేరకు జిల్లా అగ్రికల్చర్ అండ్ ట్రేడ్ మార్కెటింగ్ ఆఫీసర్ త్యాగరాజుతో కలిసి రాయచోటి పట్టణంలోని ఠాణా సమీపంలోని మండీలో పలు మామిడి విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి పండ్లు ఎక్కువ కాలం నిల్వ ఉంచేందుకు వ్యాపారులు వాటిపై రసాయనాలు చల్లకూడదని, అలాగే అలాగే పచ్చి మామిడి కాయలు త్వరగా మాగడానికి విషపూరితమైన కాల్షియం కార్బైడ్ మందును వినియోగించకూడదన్నారు. వ్యాపారులు ఎవరైనా రసాయనాలతో మామిడి పంట్లను మాగబెట్టి విక్రయిస్తే అటువంటి వారిపై ఆహార భద్రత ప్రమాణాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా అగ్రికల్చరల్ ట్రేడ్ అండ్ మార్కెటింగ్ శాఖ సీనియర్ అసిస్టెంట్ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి బీటెక్ విద్యార్థి మృతి

పులివెందుల,మే 8 (ఆంధ్రజ్యోతి): పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్దరంగాపురం గ్రామానికి చెందిన అన్వర్ అనే బీటెక్ విద్యార్థి ఈత కోసం వెళ్లి మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. పులివెందుల సమీపంలోని రాయలాపురం బ్రిడ్జి వద్ద ఉన్న నీటి కుంటలో సరదాగా ఈతకు వెళ్లి నీటిలో దిగి మునిగిపోయాడు. స్థానికులు గమనించి నీటిలో వెతికి అన్వర్‌ను వెలికితీసి హుటాహుటిన ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పెద్దరంగాపురానికి చెందిన ఎన్.చిన్నమాములు, మస్తానమ్మల కుమారుడు అన్వర్ పుత్తూరులో బీటెక్ సెకండియర్ చదువుతున్నాడు. ఉన్న ఒక్కగానొక్క కొడు మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదచ్ఛాయలు అలుముకున్నాయి.

ఆర్టీసీ అధికారి సస్పెన్షన్ ?

కడప మారుతీనగర్, మే 8 (ఆంధ్ర జ్యోతి): ఆర్టీసీ కడప జోన్‌లో విధులు నిర్వహించే ఓ అధికారిపై ఇటీవల అవినీతి, ఆరోపణలు రావడంతో ఆయనను సస్పెండ్ చేసినట్లు తెలిసింది. ప్రతి నెలా సంబంధిత ఉద్యోగుల నుంచి మామూళ్లకు పాల్పడుతున్నారని, సంబంధిత ఉద్యోగులు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దీంతో పైస్థాయి అధికారుల విచారణ చేపట్టి వాస్తవాలను రుజువు చేసి ఆ మేరకు సస్పెండ్ చేసినట్లుగా తెలిసింది.

ఆపరేషన్ సిందూర్ చారిత్రాత్మకం : తులసిరెడ్డి

వేంపల్లె, మే 8 (ఆంధ్రజ్యోతి): భారత రక్షణ దళాలు మే 7వ తేదీ తెల్లవారుజామున నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ చారిత్రాత్మకమైనదని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి అన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన మాట్లాడుతూ పాకిస్థాన్‌లోని నాలుగు, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఐదు ఉగ్రవాద శిబిరాలపై దాడి చేయడం సాహసోపేతమన్నారు.

మహిళ మెడలో నుంచి గొలుసు చోరీ

పులివెందుల, మే 8 (ఆంధ్రజ్యోతి): తొండూరు మండలం మడూరు గ్రామ సచివాలయంలో ఏఎన్‌ఎమ్‌గా విధులు నిర్వహిస్తున్న దీవెనమ్మ అనే మహిళ నుంచి గుర్తుతెలియని వ్యక్తులు బంగారు గొలుసు లాక్కెళ్లారు. తొండూరు ఎస్‌ఐ వివరాల మేరకు... పులివెందుల వైపు నుంచి స్కూటర్‌పై మడూరుకు వెళ్తున్న దీవెనమ్మను దొండ్లవాగు సమీపంలో అడ్డగించి బెదిరించి.. మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసును లాక్కెళ్లారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పెంచలలో.. గోవిందో!

● కోనలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

● అత్తారింటి నుంచి ఆలయానికి చేరుకున్న శ్రీవారు

● నవ వధూవరులకు గిరిజనుల సంప్రదాయ సారె



ఆలయంలో అంకురార్పణ పూజలు చేస్తున్న అర్చకులు



ఉభయదేవేరులతో పెంచలస్వామి

రాపూరు, మే 8 (ఆంధ్రజ్యోతి) : గోనుపల్లి గిరిజనవాడలు గోవింద పెంచల నామస్మరణలతో మారుమోగాయి. తప్పెట్లు, తాళాలు, బాజాభజంత్రీల నడుమ ఉభయ దేవేరులతో కలిసి పెంచల నృసింహుడు బ్రహ్మోత్సవాలు చేసుకునేందుకు గురువారం అత్తారింటి నుంచి కోనకు పయనమయ్యారు. తొలుత గ్రామంలోని పెంచల ఆలయం నుంచి పల్లకిలో చెంచలక్ష్మి అమ్మవారి ఇంటికి (గిరిజనవాడ) స్వామివారు చేరుకున్నారు. కొత్త అల్లుడి రాకతో గిరిజనవాడలో సంబరాలు అంబరాన్నంటాయి. ఇంటికి వచ్చిన అల్లుడికి గిరిజనులు తమ ఆచారం ప్రకారం పుట్టతేనె, ఇంజేటి గడ్డలు, నారె మొలతాడును సారెగా ఇచ్చారు. ప్రతి ఇంటి వద్ద ప్రత్యేక పందిళ్లు, ముగ్గులు వేసి వధూవరులకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ముత్తైదువులు వధూవరులను గ్రామ పొలిమేర వరకు సాగనంపారు. ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో దేవేరులతో కలిసి కొలువుదీరిన స్వామివారు గ్రామ శివారులోని గొల్లబోయి ఆలయానికి చేరుకుని తొలిదర్శనం గొల్లబోయికి ఇచ్చారు. అనంతరం బోయలు పల్లకి మోసుకుంటూ 6 కి.మీ కాలినడకన కోనకు పయనమయ్యారు. సహజ సిద్ధమైన చల్లని వాతావరణంలో కొద్ది దూరం, ట్యాంకర్లతో పట్టిన నీటితో చల్లబడ్డ రోడ్డుపై మిగిలిన దూరం వందలాది మంది భక్తులతో కలిసి శ్రీవారు కోనకు చేరారు. ఆలయ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, ఈవో పోరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ప్రధాన అర్చకులు రామయ్యస్వామి, పెంచలయ్యస్వామి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. ఇక్కడ ఆరు రోజులపాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించుకుని తిరిగి స్వామివారు గోనుపల్లికి చేరుకుంటారు. ఈ సందర్భంగా వారంపాటు గోనుపల్లివాసులు నియమనిష్టలతో మాంసాహారాలకు దూరంగా ఉంటారు. కాగా, కోనలో ఉత్సవ మూర్తులకు ప్రత్యేక స్నపన తిరుమంజనం, విశేష పూజలు జరిగాయి.

ఉత్సవాలకు అంకురార్పణ

పెంచలకోనలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు గురువారం రాత్రి అంకురార్పణతో ప్రారంభమయ్యాయి. ఆలయంలోని అలంకార మండపంలో అర్చకులు, టీటీడీ వేదపండితులు ప్రత్యేక యాగశాలను ఏర్పాటు చేసి నిత్య హోమాలు చేశారు. అర్చకులు పుట్టమన్ను తీసుకొచ్చి అందులో నవధాన్యాలు కలిపి కలశస్థాపన చేసి అంకురార్పణకు శ్రీకారం చుట్టారు. ఎలాంటి ఆటంకాలు జరగకుండా దిగ్విజయంగా ఉత్సవాలు జరిగేందుకు ఈ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం కోన వీధుల్లో సేనాధిపతి ఉత్సవం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో 2వ రోజు శుక్రవారం ఉదయం స్వామివారికి తిరుచ్చి ఉత్సవం, ధ్వజారోహణం, సాయంత్రం శేష వాహనం జరగనుంది.

శ్రీవారి సేవలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి

కోనలోని లక్ష్మీ నృసింహస్వామి ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి, ఆంజనేయస్వామి వార్లను గురువారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ జేపీ సుధ దంపతులు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు వారికి ఘనస్వాగతం పలికి, స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు.

An ISO 9001:2015 Certified Institution
CHAITANYA BHARATHI INSTITUTE OF TECHNOLOGY
(UGC - AUTONOMOUS)
Accredited by NBA(ECE, EEE, CSE & Civil Branches) & NAAC 'A' Grade
Recognized by UGC under Section 2(f) & 12(B)
Approved by AICTE, New Delhi and Affiliated to JNTUA, Anantapuramu
Vidyanagar, Proddatur, YSR Dist. Website : www.cbit.edu.in

RECRUITMENT NOTIFICATION

Applications are invited for the following positions.
Assistant professors / Associate Professors / Professors in the Department of
- CSE
- CSE - AI
- CSE - AI ML
- ECE
- Aptitude Trainer
- Civil
- Mechanical
- EEE
- MBA
- English
- Mathematics
- Physics
- Chemistry

❖ Lab Technician/Lab Programmer for all departments

Qualification and Salary as per AICTE Norms.


Interested candidates can send their resume along with/and soft copies of certificates (Qualification & Experience) to careers@cbit.edu.in on or before 14.05.2025

Selected candidates will be called for an Interview on 18.05.2025 (Sunday) at 9.00 a.m. in the Institution Premises.

Selected candidates should bring their original documents for verification and latest passport size photo on the day of Interview.

Contact : 9640808099

Date : 09.05.2025 Chairman



UTI MUTUAL FUND
క్రొత్తపథకం **UTI - MULTI CAP FUND** ముఖవిలువ రూ.10లు పెట్టుబడి రూ.2,50,000 లు పెట్టండి 8 సం॥ల తరువాత రూ.9,00,000లు + 21 సం॥ తరువాత రూ. 35,00,000 లు + పథకము ROM OD చూడండి. పాన్, ఆధార్, ఫోటో చెక్‌తో సంప్రదించండి. (ఆఖరు తేది 13.05.25) **AVS Chandra Reddy, MFD, UTI MF 21-10, Gunta Bazar, Near Tirumala Hospital, Kadapa.**
Ajc-233979

UTI MUTUAL FUND
13.05.2025 తేదీన ముగియనున్న **UTI MULTI CAP FUND** నందు పెట్టుబడి పెట్టువారు కొత్త పెట్టుబడి దారునికి రూ.50 వేల వరకు నగదు **(Cash)** గుంత బజారు నందు ఉండే UTI Office నందు 11.05.2025 మధ్యాహ్నం 1.00 వరకు తీసుకొనబడును. **AVS Chandra Reddy, M.Sc., MEd, AMFi, MFD Cell No : 95152 88917**
Ajc-233985

WANTED TEACHERS
Ist to 7th Classes All Subjects Physics, Biology. Iqra E.M.School, Bismilla Nagar Cell : 96189 36089.
AJC-233401

WANTED LECTURER
ఒకేషనల్ జూనియర్ కాలేజ్ కడప టౌన్ నందు వర్క్ చేయుటకు అనుభవం కలిగిన వారు కావలెను. Computer Lecturer : Qualification : B.Tech.(C.S.E.), M.C.A., English Lecturer : Qualification : M.A. English (Female), Nursing : Qualification : B.Sc. Nursing (Female), Cont.: 62815 10785, 63004 32822
Ajc-233405

బోర్ పాయింట్ చూడబడును
జై గురుదత్త, కె.వి.రమణ, M.Sc., (Geologist) భూగర్భజల పరిశోధన, బోర్ పాయింట్ చూడబడును. సెల్ నెంబర్ : 63023 28007
Ajc-233881

WANTED TEACHERS
VI to X - English, Maths, Hindi, I to V All Subjects, Kadapa, Cell : 91828 56272, 63039 89168
AJC-233698

బంగారం కొనబడును
మీబంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్,షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: 7382114647.
AJA- 237536

యూనిట్ కార్యాలయం
9985411183
9985411189

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

నేటి నుంచి లక్ష్మీనరసింహస్వామి జయంతి మహోత్సవాలు

మదనపల్లె అర్బన్, మే 8(ఆంధ్రజ్యోతి): స్థానిక అనపగుట్టలోని అభయ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు స్వామివారి జయంతి మహోత్సవాలు నిర్వహిస్తునట్లు ఆలయ ప్రధాన అర్చకుడు సోంపాలెం రమేష్ తెలిపారు. 9న గణపతి, విశ్వక్సేరాధన, రక్షా బంధనం, అంకురార్పణం, 10న అభిషేకం, సుదర్శన హోమం, కలశ స్థాపన, 11న శ్రీదేవిభూదేవి సమేత లక్ష్మీనరసంహ స్వామి కల్యాణోత్సం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రేపు తైలాభిషేకం

మదనపల్లె అర్బన్, మే 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిప్పిలి గ్రామంలో వెలసిన యోగభోగేశ్వరస్వామి దేవాలయం (మడికయ్యల శివాలయం)లో ఈనెల 10వ తేదీన శనిత్రయోదశి సందర్భంగా తైలాభిషేకం నిర్వహిస్తునట్లు ఆలయ ప్రధాన అర్చకుడు విశ్వేశ్వరస్వామి తెలిపారు. ఈ సందర్భంగా శనీశ్వరస్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరుగుతాయని, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నేడు మండల సమావేశం

కలికిరి, మే 8(ఆంధ్రజ్యోతి): కలికిరి మండల ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భానుమూర్తిరావు తెలిపారు. ఎంపీపీ నూర్జహాన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి సభ్యులందరూ హాజరు కావాలని ఆయన కోరారు. అదేవిధంగా మండల స్థాయి అధికారులందరూ ఆయా శాఖలకు సంబంధించిన అభివృద్ధి నివేదికలతో హాజరు కావాలన్నారు.

మైనార్టీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

ములకలచెరువు, మే 8(ఆంధ్రజ్యోతి): మైనార్టీ కార్పొరేషన్ కింద సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎండీడీవో హరినారాయణ తెలిపారు. మండలానికి 38 యూనిట్లు మంజూరయ్యాయని, ఇందులో ములకలచెరువు ఇండియన్ బ్యాంకు పరిధిలో తొమ్మిది యూనిట్లు, సప్తగిరి బ్యాంకు పరిధిలో ఎనిమిది, కెనరా బ్యాంకు పరిధిలో ఎనిమిది, బురకాయలకోట ఇండియన్ బ్యాంకు పరిధిలో ఎనిమిది, చౌడసముద్రం సప్తగిరి గ్రామీణ బ్యాంకు పరిధిలో ఐదు యూనిట్ల చొప్పున కేటాయించినట్లు పేర్కొన్నారు. అర్హులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మామపై అల్లుడి దాడి



గాయపడి చికిత్స పొందుతన్న రమేశ్

మదనపల్లె అర్బన్, మే 8(ఆంధ్రజ్యోతి): మామపై అల్లుడు ఇనుప రాడ్డుతో దాడి చేసిన ఘటన మదనపల్లె మండలంలో జరిగింది. తాలుకా పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లె మండలం బసినికొండ గ్రామం వడ్డిపల్లెకు చెందిన రమేశ్ తన భార్యతో గొడవ పడి కత్తితో దాడి చేయడానికి ప్రయత్నించాడు. అక్కడే ఉన్న అల్లుడు వినయ్‌కుమార్ అత్తపై దాడిని ఆపడానికి ప్రయత్నం చేశాడని, మామ వినకపోవడంతో కోపోద్రిక్తుడై అక్కడే ఉన్న ఇనుప రాడ్డుతో మామపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడని తెలిపారు. రమేశ్‌ను వెంటనే జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు మదనపల్లె తాలుకా సీఐ కళా వెంకటరమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

● ఏడీఏ వైవీ రమణారావు



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ వైవీ రమణారావు

పీలేరు రూరల్, మే 8(ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంభించడం వల్ల తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని పీలేరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వైవీ రమణారావు అన్నారు. గురువారం పీలేరు మండల మహిళా సమాఖ్య అధ్వర్యంలో వ్యవసాయ అనుబంధ శాఖలు, డీఆర్‌డీఏ సమన్వయంతో ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికపై రైతులు, రైతు సేవాకేంద్ర సిబ్బంది, ఏపీ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎప్పటికప్పుడు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంభించాలని సూచించారు. మండలంలోని ముడుపులవేముల, బోడుమల్లువారిపల్లె పంచాయతీలలో 290 మంది రైతులు 235 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తున్నారని, ఇందులో రసాయన ఎరువులు, కీటకనాశకాల వాడకాన్ని తగ్గించడం వల్ల రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించగలుగుతున్నారని వివరించారు. బోడుమల్లువారిపల్లె గ్రామానికి చెందిన రేణుక, కుమ్మరపల్లెకు చెందిన రెడ్డిసుబ్రమణ్యం అనే ఆదర్శ రైతులు వరిలో ఎకరాకు 40 బస్తాల దిగుబడిని సాధించడాన్ని గుర్తించి ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా సన్మానించారు. ఉద్యాన శాఖాధికారి సుకుమార్‌రెడ్డి ఉద్యాన పంటలు, కూరగాయల సాగులో పాటించవలసిన ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ సుధారాణి, ఏపీఎం జవహర్ బాషా మండల వ్యవసాయాధికారిణి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఎన్‌ఆర్-3648 వరితో అధిక దిగుబడి



వరి పంటను పరిశీలిస్తున్న ఏడీ, తదితరులు

నిమ్మనపల్లి, మే 8(ఆంధ్రజ్యోతి): ఎల్‌ఎన్‌ఆర్-3648 వరి రకం అధిక దిగుబడి సాధిస్తునట్లు వ్యవసాయ శాఖ ఏడీ శివశంకర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక నాగంవారిపల్లి గ్రామంలో రాజారెడ్డి పండించిన ఎల్‌ఎన్‌ఆర్-3648 చిరుసంచుల రకం వరి పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 120రోజుల్లోనే ఈ వరి పంట కోతకు వస్తుందని, తక్కువ ఎత్తువుండడం వలన తుఫానులకు తట్టుకొని కాండంతొలుచు, అగ్గితెగులు నుండి కాపాడుకుంటుదని తెలిపారు. దీని దిగుబడి సరాసరి ఎకరాకు 35క్వింటాళ్లు వచ్చే అవకారశం వుందని తెలిపారు. కార్యక్రమంలో ఏవో మురళీమోహన్, కేవీకే శాస్త్రవేత్త సాహేబ్, వ్యవసాయ సహయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో వేగం పెంచాలి

● డ్వామా పీడీ వెంకటరత్నం



ఉపాధి పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ వెంకటరత్నం

తంబళ్లపల్లె, మే 8(ఆంధ్రజ్యోతి): మండలంలో చేపడుతున్న ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచాలని డ్వామా పీడీ వెంకటరత్నం ఆదేశించారు. గురువారం మండలంలోని రెడ్డికోటలో ఉపాధి కూలీలు చేపడుతున్న కాలువ పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కూలీల మస్టర్లను పరిశీలించి కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీడీ మాట్లాడుతూ భూగర్భ జలాల సంరక్షణకు రైతుల పొలల్లో పారం పాండ్ల పనులను ఎక్కువగా చేపట్టాలన్నారు. ఉపాధిలో ఉద్యాన పంటలు, పండ్లతోటలు, గడ్డి పెంపకానికి ప్రాధాన్యత ఇచ్చి సాగు చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో వలసలు పోకుండా జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ పనులు కల్పించే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. కూలీలు చేపట్టిన పనులకు వెంటనే కొలతలు తీసి సకాలంలో బిల్లులు చెల్లించే విధంగా చూడాలన్నారు. ప్రతి గ్రామంలో కూలీల సంఖ్య పెంచడంతో పాటు రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట ఏపీడీ నందకుమార్‌రెడ్డి, ఏపీవో అంజినప్ప, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

సొంపల్లె-కోనేటివారిపల్లెకు తారురోడ్డు మంజూరు

ములకలచెరువు, మే 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని సోంపల్లె నుంచి కోనేటివారిపల్లె వరకు ఉన్న మట్టి రోడ్డును తారు రోడ్డుగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ మేరకు పంచాయతీ రాజ్ శాఖ డీఈ విజయ్‌మోహన్, ఏఈలు అనిత, నిరంజన్, హరి గురువారం రోడ్డును పరిశీలించారు. మొత్తం రోడ్డు కొలతలు తీసుకున్నారు. పీఎంజీఎస్‌వై కింద 3.6 కిలోమీటర్ల తారురోడ్డు మంజూరైనట్లు తెలిపారు. తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి చొరవతో తారు రోడ్డు మంజూరైనందుకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి యర్రగుడి సురేష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ కేవీ రమణ, నాయకులు పాలరాము, ప్రసాద్‌రెడ్డి, రవి, గురుమూర్తి,శంకర, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. పంటలకు నష్టం

పీలేరు, మే 8(ఆంధ్రజ్యోతి): పీలేరు మండలంలో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి అపార పంట నష్టం జరిగింది. మండలంలోని తలపుల పంచాయితీ అబ్బిరెడ్డిగారిపల్లెలో రైతు నారాయణకు చెందిన మూడు ఎకరాల టమోటా పంట దెబ్బతింది. ఐదు ఎకరాల్లో మామిడి కాయలు నేలరాలాయి. అలాగే ఐదు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ నేలవాలాయి. రెడ్డెప్పనాయుడు పొలంలోని 12 ఎకరాల్లో మామిడి పంటకు నష్టం వాట్లింది. ఈ నేపథ్యంలో ఉద్యానవన శాఖ అధికారులు పంటలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి జిల్లా అధికారులకు పంపుతామన్నారు.

పాలకొండ్రాయుడుకు నివాళి



నివాళులర్పిస్తున్న టీడీపీ ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి

ములకలచెరువు, మే 8(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రమైన రాయచోటిలో గురువారం మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే పాలకొండ్రాయుడు పార్థివదేహం వద్ద తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి నివాళులు అర్పించారు. పాలకొండ్రాయుడు పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఆయన కుమారుడు సుగవాసి బాలసుబ్రమణ్యం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశా రు. ఆయన వెంట నియోజకవర్గ ప్రచార సమన్వయకర్త నీడు మల్లి కార్జుననాయుడు, కురబలకోట మండల కన్వీనర్ వైజీ సురేంద్ర యాదవ్ తదితరులు ఉన్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలి



సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవోను కోరుతున్న గ్రామస్థులు

పెద్దతిప్పసముద్రం, మే 8(ఆంధ్రజ్యోతి): మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద కమ్మచెరువు పంచాయతీ గొళ్లపల్లెకు చెందిన మహిళలు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గ్రామంలో ఇటీవల నూతనంగా బోరు వేశారిని, కానీ మోటారు అమర్చడంపై గ్రామస్థుల మధ్య విబేధాలు రావడంతో నీటి ఎద్దడి నెలకొందన్నారు. పాత బోరులో ఉన్న మోటర్‌ను తీసి నూతనంగా వేసిన బోరులో అమర్చితే సమస్య పరిష్కారం అవుతుందని అధికారులు భావిస్తే అందుకు కొందరు అంగికరించక రాజకీయం చేస్తున్నారని అధికారులు చెబుతున్నారన్నారు. ఈ విషయంపై స్థానిక సర్పంచ్‌ను వివరణ కోరగా నాలుగు రోజుల్లో గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరిస్తామని చెప్పడంతో గ్రామస్థులు వెనుదిరిగారు.

సబ్సిడీతో పశువుల దాణా పంపిణీ



గుట్టపాలెంలో సబ్సిడీ దాణాను పంపిణీ చేస్తున్న అధికారులు

కలికిరి, మే 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రైతులకు 50 శాతం సబ్సిడీతో పశువుల దాణాను పంపిణీ చేస్తున్నట్లు ప్రాంతీయ పశువైద్యశాల ఏడీ వెంకటముని నాయుడు తెలిపారు. గుట్టపాలెం పంచాయతీలో గురువారం పలువురు రైతులకు సబ్సిడీ దాణాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ 50 కిలోల బస్తా ధర రూ.1110 కాగా సగం సబ్సిడీతో రూ.555లకే పంపిణీ చేస్తున్నామన్నారు. 500 మంది పాడి రైతులకు సబ్సిడీ దాణాను అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ గుణశేఖర్ పిళ్ళై, మదనపల్లె ఏడీ శ్రీకాంత్ రెడ్డి, పశు వైద్య అధికారి గిరినాథరెడ్డి, మాజీ సర్పంచు కేవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

మదనపల్లె అర్బన్, మే 8(ఆంధ్రజ్యోతి): మదనపల్లె మండలం బసినికొండలో జరిగిన సునీల్ హత్య కేసులో నిందితుడు బాలాంజనేయులును గురువారం పుంగనూరు రోడ్డులో అరెస్టు చేసినట్లు టూటౌన్ సీఐ రామచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సునీల్, బాలాంజనేయులు బసినికొండ కాలనీకి చెందిన వారన్నారు. 2020లో తన అక్క ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించాడనే కారణంగా సునీల్‌ను బీరు సీసాతో కడుపులో పొడిచి గాయపరచాడని, ఈ విషయంగా అప్పట్లో తాలుకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయిందన్నారు. ఎలాగైనా సునీల్‌ను చంపాలనే కసితో అతనితో స్నేహం చేసి మద్యం తాగే వారని, ఈ క్రమంలో 2-5-2025న మద్యం తాగుతామని నమ్మబలికి సునీల్‌ను పట్టణంలోని శేషప్పతోట వెనుక ఉన్న చర్చి సమీపంలోకి తీసుకెళ్లి బండరాళ్లతో, సిమెంట్ ఇటుకలతో తల పై మోది హత్య చేసినట్లు నిందితుడు తెలిపారన్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

ఊరికెళితే ఇల్లు జాగ్రత్త...

● ఎల్‌హెచ్‌ఎంఎస్ ఎంతో ఉపయోగం ● అప్రమత్తంగా ఉండాలి



పీలేరు రూరల్, మే 8 (ఆంధ్రజ్యోతి): 'రోజురోజుకు ఎండలు మండిపోతున్నాయి. సాయంత్రం వరకు ఎండ తీవ్రత తగ్గడం లేదు. పగలంతా ఉక్కపోతతో తీవ్ర అలసటకు గురి కావడంతో రాత్రివేళల్లో చల్లని గాలి కోసం ఆరుబయట నిద్రించేవారు కొందరు. పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడం, మరోవైపు ఉద్యోగులకు వేసవి సెలవుల దృష్ట్యా ఇళ్లకు తాళం వేసుకుని విహార యాత్రకు వెళ్లేవారు మరికొందరు. ఉద్యోగ రీత్యా బదిలీల్లో భాగంగా కొత్త ప్రాంతాలలో ఉండాల్సి రావడం. కారణం ఏదైనా ఇంటి బయటకు వెళ్లేటప్పుడు చిన్నపాటి అప్రమత్తత అవసరం. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటే ఇంటిపై పోలీసుల నిఘా ఉంటుంది. నిర్లక్ష్యం వహిస్తే దొంగలు పడి ఉన్నదంతా ఊడ్చుకుపోతారు'. పోలీసులు దొంగతనాలను అరికట్టడం కోసం లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్‌ఎంఎస్). స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరూ దీనిని ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. యాప్‌లో పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఒక నెంబర్ వస్తుంది. ఇంటికి తాళం వేసి వెళ్లేపుడు యాప్‌లో రిక్వెస్ట్ ప్రొటెక్షన్‌ను క్లిక్ చేస్తే పోలీసులు ప్రత్యేక సీసీ కెమెరాలను అమరుస్తారు. ఈ కెమెరా ఇంటి యజమాని మొబైల్‌కు, పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం అవుతుంది. ఎవరైనా ఇంటి ముందు నిలబడినా, గేటు తీసినా అలారం మోగుతుంది. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని దొంగలను పట్టుకుంటారు.


ఉగ్యోగస్తులు...

ప్రభుత్వ, ప్రైవేట్ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కాస్తా జాగ్రత్తగా ఉండాలి. మగవారు ఉద్యోగరీత్యా బయటకు వెళ్లినపుడు మనకు తెలియని వారిని ఇంటిలోకి రానివ్వకూడదు. అపరిచితులు ఎవరైనా వస్తే గేటు బయటి నుంచే పంపించివేయాలి. ఇంటి తలుపులు తీయకుండానే గ్రిల్ లోపలి నుంచే సమాధానం చెప్పాలి. పలు రకాల వస్తువులు, గిఫ్ట్ వస్తువులు అంటూ వచ్చే వారితో మాట్లాడకపోవడమే ఉత్తమం. వారితో బేరసారాలు చేస్తూ కూర్చోవడం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువగా జరుగుతుంది. మార్కెటింగ్ పేరుతో వచ్చే ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తుల్ని నమ్మకూడదు. ఒకవేళ అపరిచితులు మార్కెటింగ్ పేరుతో విసిగించినా, ఇబ్బంది పెట్టినా తక్షణం పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

బయట నిద్రిస్తే...

ఏసీలు, ఫ్యాన్లు ఉన్నా వేసవిలో చల్లటి గాలి కోసం చాలా మంది ఆరు బయట పడుకుంటూ ఉంటారు. ఉక్కపోత నుంచి ఉపశమనం కోసం టెర్రస్‌పై నిద్రించాలనుకుంటే ఇంటి తలుపులకు తప్పనిసరిగా తాళం వేయాలి. బంగారు ఆభరణాలు ధరించకూడదు. బీరువాలోని లాకర్‌లో భద్రపరచాలి. వీలైనంత వరకు బంగారు నగలను బ్యాంక్ లాకర్లలో దాచుకోవాలి. ఇంటి కిటికీల పక్కన చొక్కా, ప్యాంటులను తగిలించరాదు. ఒకవేళ తగిలించినా వాటిలో నగదు పెట్టరాదు. వీలైనంత వరకు అన్ని కిటికీలు, తలుపులు మూసివేయాలి. ఇంటి బయట బెడ్‌లైట్ వెలుగుతూ ఉండాలి. పడుకొనే చోట పక్కనే టార్చిలైట్‌ను పెట్టుకోవడం ఉత్తమం.

పోలీసులకు సహకరించండి



వేసవిలో చోరీలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుంది. ప్రజలు పోలీసులకు సహకరిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవు. చోరీలు జరగవు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంలో పోలీసులే కెమెరాలు పెట్టి దొంగలను పట్టుకుంటారు. ఊర్లకు, విహారయాత్రలకు వెళ్లేవారు ఇంట్లో ఒక్కర్ని ఉంచండి. తాళం వేసిన ఇంటి బయట రాత్రివేళల్లో లైట్ వెలిగేలా చూడాలి. ఇంటిలో బంగారు, వెండి ఆభరణాలు, నగదు ఉంచరాదు.

- యుగంధర్, అర్బన్ సీఐ, పీలేరు.



సత్యనారాయణస్వామి కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు

వైభవంగా సత్యనారాయణస్వామి కల్యాణం

మదనపల్లె అర్బన్, మే 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిప్పిలి గ్రామం చిట్టి అన్నవరంలో వెలసిన సత్యనారాయణస్వామి ఆలయంలో గురువారం ఉదయం ఆలయకమిటీ ఆధ్వర్యంలో స్వామివారి వార్షిక కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించారు. మధ్యాహ్నం ఆలయకమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం ప్రత్యేక వాహనంపై ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల పూలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కె.అమరనాథ్, సెక్రటరీ వి.రామకృష్ణ, కోశాధికారి దివాకర్, అఖిల బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు అక్షంతల కుమారస్వామి, కో ఆర్డినేటర్ శివశంకర్, శంకరబ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడు కోదండరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో సురక్షిత ప్రయాణం : డీఎం



బహుమతులు అందిస్తున్న డీఎం నిర్మల

పీలేరు రూరల్, మే 8 (ఆంధ్రజ్యోతి): సురక్షిత ప్రయాణం ఆర్టీసీలోనే సాధ్యమని పీలేరు డీఎం నిర్మల అన్నారు. గురువారం పీలేరు డిపోలో విధినిర్వహణలో ఆదర్శంగా నిలిచిన ఉద్యోగుల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీకి ప్రయాణికుడే ఆర్థిక వనరు అని, కాబట్టి వారిపట్ల ఎప్పుడూ కృతజ్ఞతతో మెలగాలని సూచించారు. డ్రైవర్, కండక్టర్లు విధినిర్వహణలో డీజిల్ ఆదా చేయడంతో పాటు టార్గెట్ మించి కలెక్షన్స్ తీసురావాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. సమయపాలన పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ

పీలేరు రూరల్, మే 8 (ఆంధ్రజ్యోతి): అరబిందో ఫార్మా ఫౌడేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకురాలు భార్గవి తెలిపారు. గురువారం కేవీపల్లె మండలం గోరంట్లపల్లె పంచాయతీ జంగంపల్లెలో కంప్యూటర్ శిక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి అన్నారు. రెండు నెలల పాటు శిక్షణా కార్యక్రమం ఉంటుందని, ఆశక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్‌తో పాటు పారితోషికం కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు.

'భారత సైన్యానికి సలాం'



భారత సైనికులకు సంఘీభావం తెలుపుతున్న ప్రజాప్రతినిధులు

పెద్దతిప్పసముద్రం, మే 8(ఆంధ్రజ్యోతి): పహల్గామ్ దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ ఉగ్రమూకల స్థావరాలపై ఆపరేషన్ సిందూర పేరుతో భారత సైనికులు వైమానిక దాడులు చేసి ఉగ్రవాదులను మట్టికరిపించిన విషయం విదితమే. ఈసందర్భంగా గురువారం మండల కేంద్రమైన పీటీఎంలో భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) ఆధ్వర్యంలో జయహో భారత్ జవాన్ కార్యక్రమం నిర్వహించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బాస్ నాయకులు మాట్లాడుతూ దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడిన వీర సైనికులందరికీ సలాం అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మహమూద్, బాస్ నియోజకవర్గ అధ్యక్షుడు పోతుపేట రామచంద్ర, బాస్ మండల అధ్యక్షుడు రమణ, జనసేన నాయకులు ఎగువపల్లె సూరి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



మోడల్ స్కూల్ వద్ద సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

పెద్దతిప్పసముద్రం మే 8(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం చేపట్టిన పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. ఇందులో భాగంగానే స్థానిక బూర్లపల్లె పంచాయతీ పరిధిలోని మోడల్ స్కూల్ వద్ద రూ.15 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి గురువారం పంచాయతీరాజ్ డీఈ మునిరాజ్, ఎంపీడీవో అబ్దుల్ కలాం ఆజాద్ భూమిపూజ చేశారు. ఈ రోడ్డు మోడల్ స్కూల్ నుండి మెయిన్ రోడ్డు వరకు నిర్మించనున్నట్లు తెలిపారు. అలాగే మల్లెల గ్రామంలో రూ.25 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణాలను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇన్‌చార్జ్ ఏఈ రాజేంద్ర, పోతుపేట సర్పంచ్ కొండా కళావతి చిన్నపరెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ సంపతికోట కిట్టన్న, బూర్లపల్లె సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ తరహా విద్యాబోధన

● డీవైఈవో లోకేశ్వరర్ రెడ్డి

పీలేరు రూరల్, మే 8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ తరహా విద్యను అందిస్తున్నామని మదనపల్లె డీవైఈవో లోకేశ్వరరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల ప్రకటనలు చూసి మోసపోవద్దని తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంచి మార్కులు సాధించారని, ఇది కేవలం క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు విద్యాబోధన చేయడం వల్లే సాధ్యమైందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, నోట్‌బుక్స్, షూస్, బ్యాగ్ తదితర విద్యాసామగ్రి, అలాగే మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. ముందుగా ఆయన ఎంపీడీవోతో పాటు తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో పీలేరు ఎంఈవో-2 పద్మావతి, సీఆర్‌పీలు మురళీధర్‌రాజు, మాధవి, నాగరాజ, అశోక్, తాజున్, శిరీష పాల్గొన్నారు.

రహదారుల భద్రతకు పటిష్ట చర్యలు : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి (కలెక్టరేట్), మే 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రహదారుల భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి రహదారుల భద్రత సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023లో మొత్తం 699 ప్రమాదాలు జరగ్గా 367 చనిపోయారని, 910 మంది గాయపడినట్లు తెలిపారు. 2024లో 649 ప్రమాదాల్లో 356 మరణాలు, 825 మందికి గాయాలయ్యాయన్నారు. 2025లో ఇప్పటి వరకు మొత్తం 253 ప్రమాదాలు జరగ్గా 123 చనిపోయారని, 272 మంది గాయపడినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రత్యేక దృష్టి సారించి రోడ్లలో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ వారి కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకుని వాహనాలు నడపాలని, బయటికి వెళ్లి తిరిగి వచ్చేలా జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లాలో ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను మరింత కఠినతరం చేయాలన్నారు. అతి వేగం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, బస్సులు ఇతర వాహనాల్లో అధిక లోడుతో సరుకు, ఇతర సామాగ్రి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖాధికారులను ఆదేశించారు. డ్రంకెన్ డ్రైవ్ కేసులను ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలో హిట్ అండ్ రన్ 24 కేసులకు పరిహారం ఇంకా మంజూరు చేయాల్సి ఉందని, ఈ విషయంలో 15 రోజుల్లోగా పరిహారం మంజూరుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియాదేవి, ఆర్డీవో శ్రీనివాస్, అడిషినల్ ఎస్పీ వెంకటాద్రి, ఆర్‌అండ్‌బీ జిల్లా అధికారి సహదేవరెడ్డి, జిల్లా రవాణా అధికారి ప్రసాద్, ఎంవీఐలు, పోలీసు అధికారులు, డీఎస్పీలు, ఎన్‌హెచ్ఏఐ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యం, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా జమున



కడప సెవెన్‌రోడ్స్, మే 8 (ఆంధ్రజ్యోతి): రిమ్స్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ జమున గురువారం బాధ్యతలు చేపట్టారు. ఒంగోలు సర్వజన ఆసుపత్రిలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ జమునను డీఎంఈ ఆదేశాను సారం కడప రిమ్స్ వైద్యకళాశాల ప్రిన్సిపాల్‌గా నియమించారు. ఈ మేరకు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటర్ డిప్యూటీ కలెక్టర్ రంగస్వామితో పాటు, సర్వజన ఆసుపత్రి సూపరింటెండెం ట్ డాక్టర్ రమాదేవి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ విజయ భాస్కర్, విద్య వైద్య, వైద్యేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. రిమ్స్ వైద్యకళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసిన డాక్టర్ సురేఖ నంద్యాల మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బదిలీపై వెళ్లారు.

పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి



విద్యాశాఖాధికారులతో మాట్లాడుతున్న డీఆర్‌వో మధుసూదన్‌రావు

రాయచోటి (కలెక్టరేట్), మే 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈనెల 12 నుంచి 20వ తేదీ వరకు ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని జిల్లా రెవె న్యూ అధికారి మధుసూదన్‌రావు తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో ఇంటర్మీడియట్, జిల్లా విద్యాశాఖ కమిటీ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 37 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 13,978 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పరీక్షా కేంద్రాల్లో ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ఇంటర్మీడియట్ ప్రశ్నపత్రాలను భద్రపరిచిన స్ట్రోరేజ్ పాయింట్ల వద్ద కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని సూచించారు. సమావేశం లో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి, డీఈవో, పోలీసు, రెవెన్యూ, ఆర్టీసీ, మెడికల్, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ సమస్యలను పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబరు



మట్లాడుతున్న టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

జమ్మలమడుగు మే 8 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగులోని పురాతన నారాపురం వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో గత కొంత కాలంగా నెలకొన్న సమస్యలను టీటీడీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, భూపేష్‌రెడ్డి భక్తులకు హామీ ఇచ్చారు. గురువారం వారు ఆలయాన్ని సందర్శించారు. ముందుగా శ్రీవారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి సమస్యలను అడిగి తెలు సుకున్నారు. ఈనెల 10 నుంచి ప్రారంభ మయ్యే వార్షిక బ్రహోత్సవాలకు సంబం ధించి ఏర్పాట్లపై ఆరా తీశారు. ఆలయ ప్రాంగణం ఎదురుగా భక్తులకు సౌకర్యంగా నిర్మాణాలు చేపట్టారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఎస్సైలు రామక్రిష్ణ, హైమావతి, కూటమి నేత పురుషోత్తమరెడ్డి పాల్గొన్నారు.

బైకుల దొంగ అరెస్టు

- రూ.10 లక్షల విలువ చేసే ద్విచక్ర వాహనాలు స్వాధీనం



విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

జమ్మలమడుగు మే 8 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు రైల్వేస్టేషన్ వద్ద ముత్యాలపాటి దాదావలి బాషా అనే బైకుల దొంగను అరెస్టు చేసినట్లు డీఎస్పీ వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం సాయంత్రం అర్బన్ పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన దాదావలిబాషా బైక్‌మెకానిక్‌గా పనిచేసేవాడు. జల్సాలకు అలవాటుపడి చోరీలకు పాల్పడేవాడు. ఈ నేపథ్యంలో తమ సిబ్బంది రైల్వేస్టేషన్ వద్ద వాహన తనిఖీ చేస్తుండగా ద్విచక్రవాహనంలో ఓ వ్యక్తి అనుమా నాస్పదంగా సంచరిస్తుండగా అదుపులోకి తీసుకొని విచారించారు. గత కొన్ని నెలల నుంచి రైల్వేస్టేషన్ వద్ద ద్విచక్ర వాహనాల చోరీ చేసినట్లు అంగీకరించాడు. 16 ద్విచక్రవాహనాలు, రెండు వాహనాల విడి భాగాలు అమ్ముకున్నట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ.10 లక్షలు అవుతుందని డీఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో సీఐలు లింగప్ప, ఎస్సైలు హైమావతి, రామక్రిష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

మందులతో మాగబెడితే కఠిన చర్యలు

- జిల్లా ఆహార భద్రతా అధికారి

రాయచోటిటౌన్, మే 8 (ఆంధ్రజ్యోతి): మామిడి కాయలను మందు పెట్టి మాగబెట్టి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఆహార భద్రతాధికారి షమీమ్‌బాషా హెచ్చరించారు. గురువారం ఆయన జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆదేశాల మేరకు జిల్లా అగ్రికల్చర్ అండ్ ట్రేడ్ మార్కెటింగ్ ఆఫీసర్ త్యాగరాజుతో కలిసి రాయచోటి పట్టణంలోని ఠానా సమీపంలోని మండీలో పలు మామిడి విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి పండ్లు ఎక్కువ కాలం నిల్వ ఉంచేందుకు వ్యాపారులు వాటిపై రసాయనాలు చల్లకూడదని, అలాగే అలాగే పచ్చి మామిడి కాయలు త్వరగా మాగడానికి విషపూరితమైన కాల్షియం కార్బైడ్ మందును వినియోగించకూడదన్నారు. వ్యాపారులు ఎవరైనా రసాయనాలతో మామిడి పండ్లను మాగబెట్టి విక్రయిస్తే అటువంటి వారిపై ఆహార భద్రత ప్రమాణాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా అగ్రికల్చరల్ ట్రేడ్ అండ్ మార్కెటింగ్ శాఖ సీనియర్ అసిస్టెంట్ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.



మండీలో తనిఖీలు చేస్తున్న షమీమ్‌బాషా

ఆర్టీసీ అధికారి సస్పెన్షన్ ?

కడప మారుతీనగర్, మే 8 (ఆంధ్ర జ్యోతి): ఆర్టీసీ కడప జోన్‌లో విధులు నిర్వహించే ఓ అధికారిపై ఇటీవల అవినీతి, ఆరోపణలు రావడంతో ఆయనను సస్పెండ్ చేసినట్లు తెలిసింది. ప్రతి నెలా సంబంధిత ఉద్యోగుల నుంచి మామూళ్లకు పాల్పడుతున్నారని, సంబంధిత ఉద్యోగులు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దీంతో పైస్థాయి అధికారుల విచారణ చేపట్టి వాస్తవాలను రుజువు చేసి ఆ మేరకు సస్పెండ్ చేసినట్లుగా తెలిసింది.

ఆర్టీసీ బస్సు ఢీ.. వ్యక్తి మృతి



మృతి చెందిన నరసింహులు (ఫైల్)

బద్వేలు టౌన్, మే 8 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో గందంశెట్టి నరసింహులు (68) అక్క డికక్కడే మృతి చెందిన సంఘటన బద్వేలు పట్ట ణంలో చోటు చేసుకొంది. వివరాల్లోకి వెళితే.. ఇరిగేషన్ శాఖలో నరసింహులు వాచ్‌మెన్‌గా పనిచేస్తూ పదవీ విరమణ పొందాడు. పోస్టాఫీసులో పని నిమిత్తం గురువారం ఉదయం గానుగపెంట నుంచి ఆర్టీసీ బస్సులో బయలుదేరి బద్వేలుకు వచ్చి బస్టాండ్‌లో దిగాడు. నరసింహులు నడుచుకుంటూ చిన్నగా వస్తుండగా అదే బస్సు మళ్లీ బస్టాండు నుంచి వస్తుండగా మలుపు తిరిగే దగ్గర ఢీకొని ముందు టైర్ తలపై ఎక్కడంతో నరసింహు లు అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో 20 నిమిషాలపాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న బద్వేలు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రధాన రహదారుల్లో తోపుడు బండ్లు రోడ్డుకు అడ్డదిడ్డంగా పెట్టి వ్యాపారాలు చేస్తుండటంతో ఈ ప్రమాదం చోటు చేసు కొందని బంధువులు ఆరోపిస్తు న్నారు. ఆర్టీసీ డీఎం సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె కలరు. బంధువులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి





ప్రమాదానికి గురైన వాహనాలు.. సంఘటన స్థలంలో మృతి చెందిన మహిళ

కమలాపురం రూరల్, మే 8 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పందిళ్లపల్లె గ్రామ సమీపంలో ఉన్న కోర్‌లాజిస్టిక్ కంపెనీ వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో నంద్యాల నిర్మల (40) అనే మహిళ మృతి చెందింది. ఎస్ఐ విద్యాసాగర్ రావు వివరాల మేరకు... గురువారం సాయంత్రం 4.30 గంటలకు కడప వైపు నుంచి వస్తున్న కారును ఎర్రగుంట్ల వైపు నుంచి వస్తున్న తుఫాన్ వాహనం ఎదురెదురుగా ఢీ కొట్టాయన్నారు. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఎర్రగుంట్ల టౌన్ క్రాంతినగర్‌కు చెందిన నంద్యాల నిర్మల అక్కడికక్కడే మృతి చెందారన్నారు. అదేకారులో ఉన్న ఆమె భర్తకు, ఇద్దరు చిన్నపిల్లలకు స్వలప్ప గాయాలైనట్లు తెలిపారు. తుఫాన్ డ్రైవర్ చెప్పలి నరసింహులు గాయపడినట్లు సమాచారం. గాయపడిన వారిని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి..



మృతి చెందిన వ్యక్తి

కడప (క్రైం), మే 8 (ఆంధ్రజ్యోతి): కడప నగరం సైనిక్ నగర్ సమీపంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తిని వాహనం ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు ట్రాఫిక్ సీఐ జావేద్ తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు 55 సంవత్సారాలు ఉంటుందని, మెడలో నలుపు, ఎరుపు కాసీ దారం ఉందన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృత్యదేహన్ని రిమ్స్‌కు తరలించినట్లు తెలిపారు. ఇతర వివరాలకు 9121100539 ఫోన్ చేసి మరింత సమాచారం తెలుసుకోవాలని సూచించారు.

ఆపరేషన్ సిందూర్ చారిత్రాత్మకమైనది

- ఎన్.తులసిరెడ్డి

వేంపల్లె, మే 8 (ఆంధ్రజ్యోతి): మే 7వ తేదీ తెల్లవారుజామున భారత రక్షణ దళాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ చారిత్రాత్మకమైనదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి అన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన మాట్లాడుతూ పాకిస్థాన్‌లోని నాలుగు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఐదు ఉగ్రవాద శిబిరాలపై దాడి చేయడం సాహసోపేతమన్నారు. పాక్ పౌరుల మీద గాని, పాకిస్థాన్ సైనిక స్థావరాల మీద గాని దాడి చేయకుండా కేవలం ఉగ్రవాద శిబిరాల మీద మాత్రమే దాడి చేయడం మన రక్షణ దళాల సామర్థ్యానికి, ఖచ్చితత్వానికి నిదర్శనమన్నారు. మనరక్షణ దళాలు తీసుకునే ఏ చర్యకైనా కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. ఈ సమయంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పార్టీలకు, మతాలకు, కులాలకు, ప్రాంతాలకు అతీతంగా భారతీయులందరు ఒక్కతాటిపై నిలబడడం గర్వకారణమన్నారు. ఇప్పటికైనా పాకిస్థాన్ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం మానుకొని ఆ దేశ అభివృద్ధిపై, ఆ దేశ ప్రజల సుఖశాంతులపై దృష్టి సారిస్తే మంచిదన్నారు.

దారి సమస్య తీరింది



పొలాల మధ్య దారి ఏర్పాటు చేయిస్తున్న తహసీల్దారు, పోలీసులు

కలికిరి, మే 8 (ఆంధ్రజ్యోతి): దశాబ్దాల తరబడి పొలాలకు, అటు నుంచి బాహుదా నది వద్దకు దారి లేకుండా ఇబ్బంది పడుతున్న 40 మంది రైతులకు ఎట్టకేలకు ఊరట లభించింది. తహసీల్దారు మహేశ్వరీభాయి చొరవ తీసుకుని ఆరు నెలలుగా గ్రామంలోని రైతులకు నచ్చచెపుతూ చివరికి అందరి ఆమోదంతో సమస్యను పరిష్కరించారు. మండలంలోని పారపట్ల పంచాయతీ కురవపల్లె గ్రామంలోని 40 మంది రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు అటు నుంచి పశువులను బాహుదా నది వద్దకు తోలుకెళ్లేందుకు దారి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సర్వే నెంబర్లు-205, 207, 218లోని భూముల్లో దారి వెళ్లాల్సి ఉండగా సమస్య జటిలంగా తయారైంది. గత ఏడాది డిసెంబరు 18న కలెక్టరు పారపట్లలో జరిగిన రెవెన్యూ సదస్సుకు హాజరైనప్పుడు కురవపల్లెకు చెందిన రైతులు తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్య తీవ్రత దృష్ట్యా ఒక దశలో బలవంతపు భూసేకరణ ద్వారానైనా దారి సమస్య పరిష్కరించేందుకు రైతులతో చర్చలు జరిపారు. అనంతరం ఏ విధంగానైనా రైతులతో చర్చలు జరిపి సామరస్యంగా సమస్యను పరిష్కరించాలని కలెక్టరు ఆదేశించారు. ఎట్టకేలకు రెవెన్యూ అధికారుల కృషి ఫలించింది. దారి సమస్య పరిష్కారానికి మార్గం సుగమమైంది. గురువారం తహసీల్దారు మహేశ్వరీభాయి పోలీసులతో కలిసి గ్రామంలో రైతులతో తిరిగి చర్చలు జరపడంతో అంతా సానుకూలంగా మారింది. దీంతో అప్పటికప్పుడు ఎక్సకవేటర్‌తో దారి ఏర్పాటు చేయించారు. దీంతో బాధిత రైతులు కలెక్టరుకు, తహసీల్దారుకు కృతజ్ఞతలు తెలిపారు.

నారమాకులతాండాలో ఎక్సైజ్ కార్డెన్ సెర్చ్

- 500 లీటర్ల ఊట ధ్వంసం
- 3 నెలల్లో 153 కేసులు : ఈఎస్



కార్డెన్ సెర్చ్ అనంతరం సమావేశమైన పోలీసులు

మదనపల్లె టౌన్, మే 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాటుసారా తయారీ, రవాణా, విక్రయాలు చేస్తున్న వారిపై 153 కేసులు నమోదు చేసి 131 మందిని అరెస్టు చేశామని ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి.మధుసూదన్ తెలిపారు. గురువారం తెల్లవారుజామున మదనపల్లె మండలం నారమాకుల తాండాలో 50 మంది ఎక్సైజ్, సివిల్ పోలీసులతో కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో 500 లీటర్ల నాటుసారా ఊట కనుగొని ధ్వంసం చేశారు. అనంతరం స్థానిక ఎక్సైజ్ పోలీసుస్టేషన్‌లో ఈఎస్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో నాటుసారా తయారీ గ్రామాలను గుర్తించి, అక్కడ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నవోదయం-2 పథకం గురించి వివరిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా 324 మంది నాటుసారా తయారు చేయమని చెప్పగా వారి పేర్లను నవోదయం-2 పథకంలో చేర్చి కలెక్టర్‌కు నివేదికలు పంపామన్నారు. నాటుసారా తయారీ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచి కార్డెన్‌సెర్చ్, ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామన్నారు. ఫిబ్రవరి 19వ తేదీ నుంచి ఇప్పటి వరకు 153 కేసుల్లో 131 మందిని అరెస్టు చేశామని, 960 లీటర్ల నాటుసారా సీజ్ చేసి, 31,800 లీటర్ల నాటుసారా ఊట ధ్వంసం చేశామన్నారు. 405 మంది పాత నేరస్థులను తహసీల్దార్‌ల ఎదుట బైండోవర్ చేశామని, అందులో 33 మంది వరుస నేరాలు చేయగా, వారిలో ఆరుగురికి రూ.70 వేలు జరిమానా విధించామన్నారు. కొంతమందిపై పీడీ యాక్టు నమోదుకు కలెక్టర్‌కు నివేదికలు పంపామన్నారు. 33 లింకప్ కేసుల్లో 85 మందిని గుర్తించి వారిలో 71 మందిని అరెస్టు చేశామన్నారు. జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఈఎస్ జోగేంద్ర, ఎక్సైజ్ సీఐలు భీమలింగ, ఎర్రయ్య, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

An ISO 9001:2015 Certified Institution

CHAITANYA BHARATHI INSTITUTE OF TECHNOLOGY

(UGC - AUTONOMOUS)

Accredited by NBA(ECE, EEE, CSE & Civil Branches) & NAAC 'A' Grade

Recognized by UGC under Section 2(f) & 12(B)

Approved by AICTE, New Delhi and Affiliated to JNTUA, Anantapuramu

Vidyanagar, Proddatur, YSR Dist. Website : www.cbit.edu.in

RECRUITMENT NOTIFICATION

Applications are invited for the following positions.

Assistant professors / Associate Professors / Professors in the Department of

- CSE
- CSE - AI
- CSE - AI ML
- ECE
- Aptitude Trainer
- Civil
- Mechanical
- EEE
- MBA
- English
- Mathematics
- Physics
- Chemistry

❖ Lab Technician/Lab Programmer for all departments

Qualification and Salary as per AICTE Norms.

Interested candidates can send their resume along with/and soft copies of certificates (Qualification & Experience) to careers@cbit.edu.in on or before 14.05.2025

Selected candidates will be called for an Interview on 18.05.2025 (Sunday) at 9.00 a.m. in the Institution Premises.

Selected candidates should bring their original documents for verification and latest passport size photo on the day of Interview.

Contact : 9640808099

Date : 09.05.2025   Chairman

పెంచలలో.. గోవిందో!



ఆలయంలో అంకురార్పణ పూజలు చేస్తున్న అర్చకులు

- కోనలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు
- అత్తారింటి నుంచి ఆలయానికి చేరుకున్న శ్రీవారు
- నవ వధూవరులకు గిరిజనుల సంప్రదాయ సారె



ఉభయదేవేరులతో పెంచలస్వామి

రాపూరు, మే 8 (ఆంధ్రజ్యోతి) : గోనుపల్లి గిరిజనవాడలు గోవింద పెంచల నామస్మరణలతో మారుమోగాయి. తప్పెట్లు, తాళాలు, బాజాభజంత్రీల నడుమ ఉభయ దేవేరులతో కలిసి పెంచల నృసింహుడు బ్రహ్మోత్సవాలు చేసుకునేందుకు గురువారం అత్తారింటి నుంచి కోనకు పయనమయ్యారు. తొలుత గ్రామంలోని పెంచల ఆలయం నుంచి పల్లకిలో చెంచలక్ష్మి అమ్మవారి ఇంటికి (గిరిజనవాడ) స్వామివారు చేరుకున్నారు. కొత్త అల్లుడి రాకతో గిరిజనవాడలో సంబరాలు అంబరాన్నంటాయి. ఇంటికి వచ్చిన అల్లుడికి గిరిజనులు తమ ఆచారం ప్రకారం పుట్టతేనె, ఇంజేటి గడ్డలు, నారె మొలతాడును సారెగా ఇచ్చారు. ప్రతి ఇంటి వద్ద ప్రత్యేక పందిళ్లు, ముగ్గులు వేసి వధూవరులకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ముత్తైదువులు వధూవరులను గ్రామ పొలిమేర వరకు సాగనంపారు. ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో దేవేరులతో కలిసి కొలువుదీరిన స్వామివారు గ్రామ శివారులోని గొల్లబోయి ఆలయానికి చేరుకుని తొలిదర్శనం గొల్లబోయికి ఇచ్చారు. అనంతరం బోయలు పల్లకి మోసుకుంటూ 6 కి.మీ కాలినడకన కోనకు పయనమయ్యారు. సహజ సిద్ధమైన చల్లని వాతావరణంలో కొద్ది దూరం, ట్యాంకర్లతో పట్టిన నీటితో చల్లబడ్డ రోడ్డుపై మిగిలిన దూరం వందలాది మంది భక్తులతో కలిసి శ్రీవారు కోనకు చేరారు. ఆలయ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, ఈవో పొరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ప్రధాన అర్చకులు రామయ్యస్వామి, పెంచలయ్యస్వామి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. ఇక్కడ ఆరు రోజులపాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించుకుని తిరిగి స్వామివారు గోనుపల్లికి చేరుకుంటారు. ఈ సందర్భంగా వారంపాటు గోనుపల్లివాసులు నియమనిష్టలతో మాంసాహారాలకు దూరంగా ఉంటారు. కాగా, కోనలో ఉత్సవ మూర్తులకు ప్రత్యేక స్నపన తిరుమంజనం, విశేష పూజలు జరిగాయి.

ఉత్సవాలకు అంకురార్పణ

పెంచలకోనలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు గురువారం రాత్రి అంకురార్పణతో ప్రారంభమయ్యాయి. ఆలయంలోని అలంకార మండపంలో అర్చకులు, టీటీడీ వేదపండితులు ప్రత్యేక యాగశాలను ఏర్పాటు చేసి నిత్య హోమాలు చేశారు. అర్చకులు పుట్టమన్ను తీసుకొచ్చి అందులో నవధాన్యాలు కలిపి కలశస్థాపన చేసి అంకురార్పణకు శ్రీకారం చుట్టారు. ఎలాంటి ఆటంకాలు జరగకుండా దిగ్విజయంగా ఉత్సవాలు జరిగేందుకు ఈ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం కోన వీధుల్లో సేనాధిపతి ఉత్సవం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో 2వ రోజు శుక్రవారం ఉదయం స్వామివారికి తిరుచ్చి ఉత్సవం, ధ్వజారోహణం, సాయంత్రం శేష వాహనం జరగనుంది.

శ్రీవారి సేవలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి

కోనలోని లక్ష్మీ నృసింహస్వామి ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మి, ఆంజనేయస్వామి వార్లను గురువారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ జేపీ సుధ దంపతులు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు వారికి ఘనస్వాగతం పలికి, స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

బంగారం కొనబడును

మీబంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.

AJA- 237536

REAL ESTATES

స్మార్ట్ సిటీ తిరుపతి ప్రతి ఏరియాలో ఓపెన్ ప్లాట్స్ పేరూరు- తుమ్మలగుంట బైపాస్ కమర్షియల్ ప్లాట్స్, ఇళ్లలు, విల్లాస్, అపార్ట్‌మెంట్స్, ల్యాండ్స్ లీజ్ ఇవ్వబడును మరియు అమ్మించబడును. సంప్ర 79974 61827

AJT -1144

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా పమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి